

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
8 పేజీలు | ఆదివారం | నవంబర్ 19,2023 | www.navatelangana.com

అగ్రజులతో బీసీల పోరు

- బరీలో శ్రీహరి, శ్రీనివాస్‌గౌడ్, సరిత, జైపాల్‌యాదవ్‌లు నాలుగు నియోజక వర్గాలలోనే పోటీ
- టీఆర్ఎస్ కాంగ్రెస్ నుంచి చెరో రెండు సీట్లు
- రెడ్డీ బీసీల మధ్యనే పోటీ
- బీసీల చూపు ఆ నాలుగు నియోజక వర్గాలవైపు



వివరాలు లోపలి పేజీల్లో...

అగ్రజులతో పోటీ పడుతున్న ఆ నాలుగు నియోజక వర్గాల వైపు జిల్లా ప్రజలు చూస్తున్నారు. బీసీలను ఓడించడానికి ప్రయత్నించిన అగ్రజుల కుట్రలు పారడం లేదు. బీసీలంతా ఏకమైయి పెత్తందారి వర్గాలను ఓడించడానికి సిద్ధమౌతున్నారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పోటీ పడుతుండగా గద్వాలలో సరిత, మక్తల్‌లో వాకిట శ్రీహరి, కల్వకుర్తిలో జైపాల్‌యాదవ్‌లు బరీలో నిలిచారు. వీరు పోటీ చేస్తున్నది అగ్రజులే కాదు పెత్తందారి సమాజిక వర్గానికి చెందిన వారు కావడం విశేషం.

నవతెలంగాణ-
మహబూబ్‌నగర్
ప్రాంతీయప్రతినిధి

పాట రూపకంగా అభివృద్ధి పనులు

నవతెలంగాణ వనపర్తి

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గత తొమ్మిదిన్నర ఏళ్ల లో వనపర్తి నియోజకవర్గంలో వ్యవసాయ, విద్య, వైద్య రంగాలలో చెప్పట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, మౌళిక వసతుల కల్పన లో మార్పును ప్రముఖ రచయిత పలుస శ్రీనివాస్ గౌడ్ పాట రూపకంగా వివరించి మంత్రి నిరంజన్ రెడ్డికి శనివారం ఉదయం మంత్రి నివాస గృహంలో అందించారు. ఈ సందర్భంగా రచయిత పలుస శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం లోని అభివృద్ధి పరంపరను కొనసాగించి రాష్ట్రంలోని అగ్రస్థానాల నియోజక వర్గాల సరసన వనపర్తి నియోజకవర్గంను నిలుపుతారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూరు ప్రమోద్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,



గౌడ్ సంఘం జిల్లా కన్వీనర్ పలుస కృపానంద్ గౌడ్, గౌడ సంఘం నాయకులు వినోద్ గౌడ్, పలుస శ్రీఖర్ గౌడ్, పలుస అఖిల్ గౌడ్, రవి కిరణ్, బీఅర్ఎస్ నాయకులు కొత్త ప్రతాప్ రెడ్డి, వేణు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సమక్షంలో ఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ వనపర్తి : జిల్లా కేంద్రంలోని మంత్రి నివాస గృహంలో శనివారం వనపర్తి మండలం అంజనగిరి గ్రామానికి 60 మంది గ్రామస్థులు నాయకులు చెన్న రాములు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ముందుగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, నాయకులు చెన్న రాములు, బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ సిబ్బంది రెండోవ దశ ర్యాండమైజేషన్ విజయవంతం

నవతెలంగాణ- కందనూలు

జిల్లాలో నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి.ఉదయ్ కుమార్ తెలిపార. శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్ నాగర్ కర్నూల్ అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల సాధారణ పరిశీలకులు మిథిలేస్ మిశ్రా, కొల్లాపూర్, అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల సాధారణ పరిశీలకులు సతీష్ కుమార్ సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ ఉదయ్ కుమార్ పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని నాగర్ కర్నూల్ కొల్లాపూర్, అచ్చంపేట, మూడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధి లోని పోలింగ్ కేంద్రాలతో పాటు కల్వకుర్తి పరిధిలోని 103 పోలింగ్ కేంద్రాలకు, జడ్చర్ల పరిధిలో 22 పోలింగ్ కేంద్రాలతో కలిపి మొత్తం పోలింగ్ కేంద్రాలు 826 ఉన్నాయని, కొల్లాపూర్ నియోజకవర్గం లోని వీపన గండ్ల, పాన్‌గల్ చిన్నంబావి మండలాల పరిధిలోని 114 పోలింగ్



కేంద్రాలు వనపర్తి జిల్లాలో ఉన్నాయని వాటికి సిబ్బందిని వనపర్తి జిల్లా కలెక్టర్ కేటాయిస్తారని, జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఉర్కకొండ మండలంలోని 22 పోలింగ్ కేంద్రాల సిబ్బందిని కూడా ఇక్కడినుంచే కేటాయిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో శ్రీనివాసులు, ఎలక్షన్ సెక్షన్ సూపరిండెంట్ జాకీర్ అలీ, మ్యాన్ పవర్ నూడల్ అధికారి కార్తీక్ కుమార్, ఈడియం నరేష్, ఎన్ఐసి కోఆర్డినేటర్ హర్షత్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 100 శాతం పోలింగ్ జరగాలి : జేసీ

జిల్లాలో 2023 సాధారణ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అఖిలపక్ష పార్టీల నేతలు, ప్రజలు సహకరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె. సీతారామారావు అన్నారు. శనివారం జాయింట్ కలెక్టర్ వీసీ సమావేశం హల్లో ఏర్పాటు చేసిన అఖిలపక్ష పార్టీల నేతలతో జాయింట్ కలెక్టర్ మాట్లాడారు. నాగర్ కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ నియోజకవర్గాలలో ఈ నెల 30న పోలింగ్ కేంద్రాలలో ఒటింగ్ సరళీకరణ సజావుగా కొనసాగేందుకు సన్నద్ధమయ్యామని చెప్పారు. శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాప్రతినిధులను ఎంపిక చేసుకునేందుకు ఓటర్లు ముందుకు రావాలని తెలిపారు. జిల్లాలో 100 శాతం పోలింగ్ జరగాలని చెప్పారు. అనంతరం ఈవీఎం, వీవీపాట్స్ స్టోరేజ్ భవనంను పరిశీలించారు. బీఆర్ఎస్ పార్టీ, వెంకటయ్య సీపీఐ పార్టీ శివశంకర్, బీఎస్పీ పార్టీ రామకృష్ణ, టీడీపీ పార్టీ బాలకృష్ణ, వైఎస్ఆర్ టీపీ పార్టీ యం.డీ.ఉస్సేన్ ల ఆధ్వర్యంలో ఈవీఎం, వీవీపాట్స్ స్టోరేజ్ డోర్ తెరిపించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సూపరింటెండెంట్ జాకీర్ అలీ, అమ్రాబాద్ తహసీల్దార్ శ్రీకాంత్, అచ్చంపేట డీటీ అశోక్ పాల్గొన్నారు

ఈశ్వర్ ఆశయాలను సాధించాలి : సీపీఐ(ఎం)



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఈశ్వర్ ఆశయాలను సాధించాలని, వనగంటి ఈశ్వర్ జీవితం ఒక ఆదర్శప్రాయమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో సీఐటీయూ జిల్లా కార్యాలయంలో వనగంటి ఈశ్వర్ మూడో వర్ధంతిని నిర్వహించారు. ముందుగా ఈశ్వర్ చిత్రపటానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏరాములు సిపిఎం సీనియర్ నాయకులు రామ్ రెడ్డి . పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రాములు మాట్లాడుతూ జిల్లాల్లో దళిత గిరిజనుల పైన జరుగుతున్న దాడులకు అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించి కృషి చేశారన్నారు. భూ పోరాటాలు నిర్వహించి భూములేని పేద కుటుంబాలకు భూ పంపిణీ చేయించారన్నారు. కరువు కాలంలో ప్రజలకు ఆకలికేకలను నివారించడం కోసం అనేక కేంద్రాల్లో అంబలి కేంద్రాలు చలివేంద్రాలు ఏర్పాటు చేసి పేదల ప్రజలకు అండగా నిలిచారు అన్నారు. క్లిష్టమైన పరిస్థితులలో ఉద్యమాన్ని రక్షించుకోవడం నిర్బంధాన్ని ఎదుర్కొని ధైర్యంగా ముందుకు పార్టీని నడిపించారన్నారు. ఈశ్వర్. వరదృక్పథం కలిగి ఉండడం కమ్యూనిస్టులకు ఎంతో ముఖ్యమైనదన్నారు. ఈ రెండు గుణాలు పొన్నగంటి ఈశ్వర్ జీవితంలో స్పష్టంగా కనపడ్డా యన్నారు. వ్యవసాయ కార్మికులను దళితులను సమీకరించి పార్టీని ముందుకు నడిపించారన్నారు. ఆనాడు వనపర్తి కేంద్రంగా ఉన్నటువంటి సీపీఐ(ఎం) పార్టీ మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి వచ్చి ఈ జిల్లాలో అనేక ప్రాంతాల్లో పాటిని పార్టీని విస్తరించి, ప్రజల యొక్క సమస్యలను తెలుసుకొని పోరాటాలు నిర్వహించినటువంటి ఘనత ఈశ్వర్ కు ఉందన్నారు. ఆనాడు ఆ పోరాటాల ద్వారా ఫలితంగానే నేడు ఈ జిల్లాలో సీపీఐ(ఎం) పార్టీకి గుర్తింపు కలిగిందని వారన్నారు. నేటి యువ తరం నేటి కార్యకర్తలు ఈశ్వర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లి వారి ఆశయాల కోసం కృషి చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో యూటిఎఫ్ సీనియర్ నాయకులు రాందాస్, సీపీఐ(ఎం) టౌన్ నాయ కులు జి రాజ్ కుమార్, జిల్లా నాయ కులు కడియాల మోహన్, నాయకులు వరద గాలేన సురేష్, సతీష్ అంజి ,ప్రవీణ్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

cmyk

ఎన్నికల ప్రచారంలో యువనేత అభిమన్యురెడ్డి

నవ తెలంగాణ- రాజాపూర్



అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జడ్చర్ల నియోజకవర్గంలో రాజాపూర్ మండలంలోని కొర్రతండా గ్రామపంచాయతీలో, బదిలీ తండాలో, రాఘవపూర్ గ్రామంలో, హన్మండ్ల తండాలలో సీఎం కేసీఆర్ , లక్ష్మారెడ్డి నాయకత్వంలో బీఆర్ఎస్ ప్ర భుత్వం చేసిన సంక్షేమాభివృద్ధిని అలాగే బీఆర్ ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ పార్టీ జడ్చర్ల శాసనసభ అభ్యర్థిగా డా"సి. లక్ష్మారెడ్డిని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి కోరారు.

ఇంటింటా ప్రచారంలో కాంగ్రెస్

నవతెలంగాణ- బాలానగర్



నెల 30న జరగబోయే సాధారణ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటా ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతుందని సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాది వెంకటరెడ్డి సమక్షంలో శనివారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ తొమ్మిది ఏళ్ల పాలనలో ప్రజలకు చేసింది ఏమి లేదని అప్పులపాలు చేసిందని సాది వెంకటరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గిరిజన గ్రామాల సైతం అభివృద్ధి చెందుతాయన్నారు. ఆశా వర్కర్లు ,అంగన్వాడీ టీచర్లు, ప్రభుత్వ ఉద్యోగులు కాంగ్రెస్ వైపే మగ్గు చూపుతున్నారని అన్నారు. పెద్ద రేవెల్లి ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పచారంలో ముందుందని అన్నారు. ఆయన వెంట మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఆది రమణారెడ్డి ,యాదయ్య గౌడ్ ,వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇథనాల్ కంపెనీపై పార్టీల వైఖరిని ప్రకటించండి

- రాష్ట్ర అధ్యక్షురాలు గన్నారం సరోజ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



నారాయణపేట జిల్లా, మరికల్ మండలం దగ్గర కాలుష్యకారక ఇథనాల్ కంపెనీని రద్దు పై అన్ని రాజకీయ పార్టీలు తమ వైఖరి ప్రకటించాలని సావిత్రి పూలే మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గన్నారం సరోజ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక టీ ఎఫ్ టీ యూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఇంథనాల కంపెనీ రద్దు చేయాలని గత రెండు సంవత్సరాలుగా శాంతియుతంగా జరుగుతున్న పోరాటంపై గత నెల 22న ఆ కంపెనీ ట్యాంకర్ల ద్వారా వెదజల్లుతున్న విసరసాయనాలను అడ్డుకున్న పరిసర గ్రామాల ప్రజలపై, పోరాట కమిటీ ప్రతినిధులు బండారి లక్ష్మయ్య లపై లాఠిచార్జ్ చేసి వందల మందిపై అక్రమ కేసులు బనాయించి చిత్రహింసలకు గురిచేసి జైల్లో నిర్బంధించారని ఆరోపించారు. ఆ కంపెనీ వల్ల గాలి నీటి భూగర్భ జలాల కాలుష్యం ఏర్పడుతుందని ఆ విషయం నీటిని తాగిన జింకలు నెమళ్లు అనేకం మృత్యువాత చనిపోవడం జరిగిందని, ఆ నీటిలో ఆడుకున్న పిల్లలకు అనేక చర్మ రోగాలు వచ్చాయని, ఇంతటి ప్రమాదకర కంపెనీ రద్దు చేయాలని ప్రజలు పోరాడుతుంటే ఆ కంపెనీ యజమాన్యం కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి (కాంగ్రెస్) బండి పార్థసారత రెడ్డి (బిఆర్ఎస్) స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి లు పోలీసులను ముందు పెట్టి ప్రజలపై లాఠీచార్జ్ చేయడం హేయమైనా చర్యగా పేర్కొన్నారు. ఇలాంటి వారు మళ్లీ ఇప్పుడు ఎలక్షన్లో అభ్యర్థులుగా నిలబడి ప్రజలకు సేవ చేస్తామండడం ఆశ్చర్యంగా ఉందన్నారు. కనుక ఇథనాల్ కంపెనీ రద్దుచేసి, పోరాట కమిటీ ప్రతినిధులు ప్రజలపై పెట్టిన అక్రమ కేసులను కొట్టివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జే చక్రవర్తి ,పి విజయ్ కుమార్ , జిల్లా అధ్యక్షులు, సహాయ కార్యదర్శి ఈరపాగ గోవింద్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్ లక్ష్మయ్య , ఎర్ర మోహనకృష్ణ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల విజయ, కందిక కోమల, బీ శిరీష పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రధాతకు పట్టం కట్టండి

- ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి సతీమణి ప్రతిమారెడ్డి



నవ తెలంగాణ- మహమ్మదాబాద్: నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి ప్రతిమారెడ్డి అన్నారు. శనివారం ఆమె మండల కేంద్రంలోని స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోను గ్రామస్తులకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీకి మరోసారి పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మి, మాజీ ఎంపీపీ అలివేలు అనురాధ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బిక్షపతి, సర్పంచులు పార్వతమ్మ శమంతకమణి,గీత, మాజీ సర్పంచ్ చంపా భాయి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజేశ్వర్, బాలవర్ధన్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి, మామిళ్ళ కేశవులు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఆమోదయోగ్యంగా మేనిఫెస్టో : యెన్నం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

బీఆర్ఎస్ పార్టీ గత పది సంవత్సరాలుగా నిరుద్యోగులను మోసం చేసేందుకు తపించింది కానీ, వారి సమస్యల్ని పరిష్కరించడానికి ఒక్క రోజు కూడా ప్రయత్నం కూడా చేయలేదు అని యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే జాబ్ క్యాలెం డర్‌ను ప్రకటిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పొందుపరి చారు అని ఆయన తెలిపారు.అలాగే బిసి వర్గాలను ఆదుకొనే లక్ష్యంతో కార్పొరే షన్ కు 50 కోట్ల రూపాయలు, యంబిసి కులాల కు షాపింగ్ కాంప్లెక్స్, ముదిరాజ్ కులస్తుల కు బిసి డి నుంచి బిసి ఎ కు మార్పు,గొల్ల కురు మలు కు రెండో విడత గొర్రెల పంపిణీ, రోజుకు సోదరులకు 10 లక్షల ఆర్థిక సహాయం జర్నలిస్టులో సంక్షేమం,,కొత్తగా నాలుగుల ఏర్పాటు, తదితర సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తాం అని ఆయన చెప్పారు. ఫిబ్రవరి 2 నుంచి జాబ్ క్యాలెండర్ ప్రారంభంకానుంది అని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీ వినోద్ కుమార్ గారు, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఫయాజ్ , జహీర్ , శ్రీ సి జె బెనహర్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- బీఆర్ఎస్ అభ్యర్థి వి.శ్రీనివాస్ గౌడ్



హన్వాడ : పదేళ్లలో మండలాన్ని నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పరచాలని అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి , రాష్ట్ర మంత్రి వీ శ్రీనివా స్‌గౌడ్ తెలిపారు. శనివారం మండలంలోని ముని మోక్షం మాదారం అమ్మాపూర్ నాగం బాయ్ తండా గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 ఏళ్ల పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ అభివృద్ధి చేయలేదని అన్నారు. పదేళ్ల లో తెలంగాణ ప్రభుత్వం రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, కళ్యాణ లక్ష్మి, ఆసరా పింఛన్లు ,రైతుబంధు రైతుబీమా వంటి పథకాలే కాకుండా అనేక సంక్షేమ పథకాల అమలు చేశామన్నారు. గ్రామాలలో ఎక్కడ చూసినా సీసీ రోడ్లు ఏర్పాటు చేశామని అన్నారు. హన్వాడ మండలానికి వేమసముద్రం చెరువు నుంచి రైతులకు మూడు పంటలు పండే విధంగా సాగునీరు తీసుకొస్తానని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు వచ్చి ఏవేవో మాటలు చెప్పి ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పారన్నారు. వారి మాయలో పడితే అభివృద్ధి కుంటుపడు తుందని పేర్కొన్నారు . తెలంగాణ ప్రభుత్వం రూ.400 కు సిలిండర్ , పింఛన్ పెంపు , రైతుబంధు రూ.16 వేలకు పెంచుతున్నామని అన్నారు. రానున్న ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్ర మంలో సర్పం చ్లు రాములమ్మ రాములు రాకమయ్యా మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ గౌడ్ ,ఎంపీపీ బాలరాజ్ , జెడ్పీటీసీ విజయనిర్మల రమణారెడ్డి , నాయకులు కొండ లక్ష్మయ్య , కొండ బాలయ్య , జంబులయ్య , హరిచంద్ర , మాజీ జెడ్పీటీసీ నరేందర్ , వైస్ చైర్మన్ కృష్ణయ్యగౌడ్‌లతో పాటు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ సన్న బియ్యం : ఎంపీపీ



నవ తెలంగాణ- మిడ్జిల్

రేషన్ కార్డు ఉన్న పేద ప్రజలందరికీ మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ గెలుపొందాక సన్న బియ్యం అందజేస్తామని తెలంగాణ రాష్ట్రంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ కేసీఆర్ బీమా వస్తుందని ఎంపీపీ సుదర్శన్ అన్నారు. ఎన్నికల ప్రచా రంలో భాగంగా శనివారం మండలంలోని రాణిపెట్ గ్రామంలో ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామ అభివృద్ధి కోసం లక్ష్మన్న చేసిన కార్యక్ర మాలను ప్రజలకు వివరించారు. గ్రామ ప్రజలందరు భారీ మెజారిటీతో గెలిపించ ందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. గ్రామానికి 65 ఏళ్ల కాం గ్రెస్ పాలనలో కనీసం సీసీ రోడ్డు కూడా వేయలేదు కాని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత దాదాపు 45 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటుతో పాటు నూతన భవనం కోసం 20 లక్షల రూపాయలు అదేవిదంగా మిని హెల్త్ సెంటర్ కోసం 25 లక్షలు స్కూల్ లో భవనాలు నిర్మాణం కోసం 20 లక్షలు 15 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తో పనులు చేయడం జరుగుతుంది అని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యకమాలు చెపట్టడం జరుగుతుందని తెలిపారు. ఇవేకాకుండా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని, రానున్న రోజుల్లో సౌభాగ్య లక్ష్మి ద్వారా మహిళలకు నెలకు రూ. 3000, సిలిండర్ రూ.400లు, సన్న బియ్యం, రైతు బందు పెంపు, ఉచిత కరెంటుపై ప్రచారం నిర్వహించారు. ప్రజలందరు ముచ్చటగా మూడవ సారి లక్ష్మన్న కు పట్టం కట్టెందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. మోసపురిత హామీలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మరని వారిని బొందపెడతారని పేర్కొన్నారు. వారు పాలించే రాష్ట్రల్లో ఇవ్వలేని వారు ఇక్కడ ఎదో ఉద్ధరిస్తాం అని మోసపురిత మాటలు మాట్లాడితే ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిరంజన్, ఉప సర్పంచ్ రామ చంద్రయ్యా, నాయకులు అమిర్,షబ్బీర్, ఇబ్రహీం, గ్రామ యువత నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గెలుపోటములు నిర్ణయించే సత్తా ముదిరాజ్‌లదే : యెన్నం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



మహబూబ్నగర్ నియోజకవర్గంలో పార్టీ గెలుపు ముదిరాజు ఓటు నిర్దేశిస్తాయని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని గ్రౌండ్ గార్డెన్ ఫంక్షణాలలో ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మహబూబ్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముదిరాజ్ సమాజం మొత్తం కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలుస్తున్నందుకు మీ అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. మన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ ఒక్క ముదిరాజ్ బిడ్డకు కూడా ఒక్కఎమ్మెల్యే సీటు కూడా కేటాయించకుండా అవమానించిందని అన్నారు. నా పెళ్లి రోజు సందర్భంగా ముదిరాజ్ సమాజం నాకు ఇచ్చిన కానుకగా భావిస్తున్నాను, తప్పకుండా మన మహబూబ్‌న గర్ యంపి సీటును ముదిరాజ్ సమాజానికి కేటాయించే విషయంలో నేను కృషి చేస్తాను అని ఆయన అన్నారు. నేను యెన్నం శ్రీనివాస్‌రెడ్డిగా కాకుండా మీ అన్నగా, తమ్ముడిగా,కొడుకుగా మీ అందరి సమస్యలు పరిష్కారిస్తా ను అని ఆయన అన్నారు.

ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సాయం



రాజాపూర్ : మండలకేంద్రానికి చెందిన కుమ్మరి పెంటయ్య కుమార్తె అర్చన వివాహానికి బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి రూ.10,000/- రూపాయల ఆర్థిక సాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ హన్మగాళ్ల నర్సిం హులు, ఉపసర్పంచ్ అల్లే శ్రీనివాస్, బీఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు రచమల్ల యాదగిరి, మాజీ ఎసీఎం డైరెక్టర్ వనపర్తి దేవేందర్, దస్తగిరి, నజీమ్ బేగ్, బోడ శ్రీకృష్ణ, అచ్చయ్య, రాజు, కార్తీక్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
గద్వాల,నారాయణపేట
ఆదివారం | నవంబర్ 19,2023 | www.navatelangana.com

ప్రచారంలో దూసుకుపోతున్న చిట్టెం పర్ణికారెడ్డి




నారాయణపేటటౌన్ : నారాయణ పేట నియోజకవర్గం పరిధి లోని కోయిల్ కొండ మండలంలోని జమాల్పూర్ కళ్యాణ్‌నగర్ తదితర తండాలు, గ్రామాలలో శనివారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గిరిజన మహిళలతో కలిసి సంప్రదాయ నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా చిట్టెం పర్ణికారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలను చేపడుతుందని తండా వాసులకు వివరించారు. హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. రాబోయేది కాంగ్రెస్ అని ధీమా వ్యక్తం చేశారు.

కేసీఆర్ బీమా.. ప్రతి ఇంటికి ధీమా : ఎస్ఆర్‌రెడ్డి




నారాయణపేటటౌన్ : నారాయణపేట మండలంలోని కోటకొండలో శనివారం నారాయణపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్ఆర్‌రెడ్డి , బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహి ంచారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అభివృద్ధి, సంక్షేమంపై ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటేసి రాష్ట్రంలో ముచ్చటగా మూడవసారి బీఆర్ఎస్ జెండా ఎగరవేయాలని కోరారు. ఇప్పుడు రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడ్డాక రూ.400కే వంటగ్యాస్ ఇస్తామని హామీ ఇచ్చారు. కెసిఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా అని ఐదు లక్షల జీవిత బీమా కల్పిస్తామని అన్నారు. ఆసరా పింఛన్లు రూ.3016 నుంచి రూ.5016ల వరకు పెంచి తామని అన్నారు. అరులైన మహిళలకు సౌభాగ్య లక్ష్మి కల్పిస్తా మన్నారు. అసైన్డ్ ల్యాండ్స్ కు యాజమాన్యపు హక్కు కల్పిస్తామని, అన్నపూర్ణ పథకం కింద పేద కుటుంబానికి సన్నబియ్యం ఇస్తామని హామీ ఇచ్చారు. ముచ్చటగా మూడోసారి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. పేట మున్సిపాలిటీ పరిధిలో గల 6వ వార్డులో ఎమ్మెల్యే సతీమణి స్వాతి రెడ్డి ,మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు ప్రచారం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా స్వాతి రెడ్డి మాట్లాడుతూ 9 సంవత్సరాల పాలనలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి ,సంక్షేమం 60ఏళ్ల కాలంలో కాంగ్రెస్ పాలనల్లో జరగలేదని అన్నారు. ఎస్ఆర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో 3వ సారీ గెలిపిస్తారని ఆశాభావం ధీమా వ్యక్తం చేశారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



గట్టు : ఎన్నికల ప్రచారంలో భాగంగా.. మండలంలోని ఆరగిద్ద గ్రామంలో బీఆర్ఎస్ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గ్రామాలలో పర్యటిస్తూ బీఆర్ఎస్ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. ఆరగిద్ద గ్రామ పార్టీ సర్పంచ్ నాయకులు కార్యకర్తలు ప్రజలు ఎమ్మెల్యే అభ్యర్థికి గజమాలతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఈ తొమ్మిదేళ్లలో సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పార్టీలకు అతీతంగా తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఏకైక నాయకుడు కేసీఆర్ ని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. గతంలో చేనేత కార్మికులను ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. చేనేత కార్మికులకు రైతు బీమా తరహాలో చేనేత బీమా అందిస్తూ వారి కుటుంబానికి అండగా నిలిచింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని చెప్పారు.ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుపై వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రాములు , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామన్ గౌడు, ఎంపీపీ విజయ్, జెడ్పీటీసీ బాసు శ్యామల, సర్పంచుల సంఘం అధ్యక్షుడు హనుమంతు నాయుడు , సర్పంచ్ యోగేశ్వరి , ఎంపీటీసీ లక్ష్మి, జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ ఇమామ్ , బీఆర్ఎస్ నాయకులు బజారి, అంగడి బసవరాజ్, ఆలీ, రాము, తిప్పారెడ్డి, జయన్న, రాముడు, అమరేష్, రామకృష్ణ నాయుడు, గట్టు మండల పార్టీ యూత్ అధ్యక్షుడు సంతోష్, యువ నాయకులు, మధుసూదన్ రెడ్డి , వీరేష్, రఫీ వీరేష్,హరి, నవీన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సొంత గూటికి చేరిన బీఆర్ఎస్ నాయకులు

ధరూర్ : కేటీదొడ్డి మండలంలోని సోంపురంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ సొంత గూటికి చేరిన లక్ష్మయ్య, ఆంజనేయులు, దుబ్బయ్య, కృష్ణయ్య, బీఆర్ఎస్‌లోకి చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిక్కన, బీఆర్ఎస్ నాయకులు చక్రధర్ రావు, ఖాసీం, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తాం



మరికల్ : మండలంలోని ఇబ్రహీంపట్నం, మరికల్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నారాయణపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ కుంభం శివకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో సత్యనారాయణ, జనార్దన్ ఆధ్వర్యంలో 15 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. శివకుమార్‌రెడ్డి వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కుంభం శివకుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి పర్ణిక రెడ్డి గుర్తు చేతు గుర్తు ,చేతు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వార్డ్‌మెంబర్ ఎల్లమ్మ రాములు, వెంకటేష్ ,కే వెంకటయ్య ,కే అంజ నేయులు, దూల శీను, నారాయణ, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

మరికల్ మండలకేంద్రంలో..

మరికల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బూత్‌ల వారీగా నిర్వహి స్తున్న ఇంటింటి ప్రచారం జోరుగా కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బి వీరన్న, సీనియర్ మహిళా నాయకురాలు వినతమ్మ సూర్య మోహన్ రెడ్డి, యూత్ అధ్యక్షులు అంజలి రెడ్డి,నారాయణ పేట ఓబీసీ సెల్ అధ్యక్షులు గొల్ల కృష్ణయ్య, జె మల్లయ్య , యువకమండలి ఆంజనేయులు శ్రీకాంత్ రెడ్డి , మెంబర్ రామకృష్ణారెడ్డి, జి. మల్లేష్, మహేష్, మరికల్ పట్టణ అధ్యక్షులు కె హరీష్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు గుప చెన్నయ్య ట్రైసన్ రఘు, బొంత మొగులయ్య,మల్లేష్, సోషల్ మీడియా అధ్యక్షులు ఆంజనేయులు జంగిడి రవి ,కార్యకర్తలు పాల్గొన్నారు.

గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం

- 8, 22వ వార్డులలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రచారం




ధరూర్ : ఎన్నికల ప్రచారంలో భాగంగా.. గద్వాల పట్టణంలోని 8, 22వ వార్డులలో కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ ఎల్లప్ప, భాస్కర్ యదవ్ లు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మహిళలతో కలిసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి కుటుంబంలో అర్హులైన ప్రతి ఒకరికి రూ.4000/లు, ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా కింద రైతుకు రూ.15000 ఎకరానికి, కౌలు రైతుకు రూ.12000లు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.సిలిండర్ రూ. 500లకు ఇస్తుందని తెలిపారు. ధరూర్ మండలంలోని అల్వాలపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్ధిని గెలిపించాలని యూత్ కో ఆర్డినేటర్ ధరూర్ రవి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండ్ల లక్ష్మీదేవి, గంజిపేట్ శంకర్, మధుసూదన్ బాబు, టీజేఎస్ అలూరు ప్రకాష్ గౌడ్, సీపీఐ ఆంజనేయులు, టీడీపీ గంజిపేట్ రాములు, నల్లారెడ్డి, యాసుఫ్, ఇషాక్, ఎల్లప్ప, భాస్కర్ యాదవ్, నాగేంద్ర యాదవ్, తుమ్మల నరసింహా, గంజిపేట్ తిమ్మన్న, అతియా, జహంగీర్,తిమోతి,అన్వర్, గంజిపేట్ రాము,కరాటే సత్యం, దినేష్,గోపాల్, కొత్త గణేష్, జమ్మిచేడు ఆనంద్ జగదీష్,మోహన్ యాదవ్, ఏకే.వెంకటన్న,చేపల చిన్న,సత్యం, సైఫ్,జమాల్,కౌసర్ బేగ్ పాల్గొన్నారు.

మాచర్లలో ఇంటింటి ప్రచారం..

గట్టు : ఇంటింటి ప్రచారంలో భాగంగా మండలంలోని మాచర్లలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ పథకాలను డీసీసీ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటస్వామి గౌడ్, వరలక్ష్మి , కాంగ్రెస్ యూత్ నాయకులు జి.విరేష్, వై. హనుమంతు, కార్యకర్తలతో కలిసి ప్రచారం చేశారు. గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి బహుజన బిడ్డ సరితమ్మ హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగ నాథ్ కృష్ణ గౌడ్ వార్డ్ నెంబర్ దేవదాస్ వార్డ నెంబర్ .దూలయ్యసాకే ఏసన్న వై హనుమంతు వీరేష్ కురవ గోపాల్ జయన్న సాకే మూకరాయ.గోన్నాడూ మూకరాయ.సాకే భాస్కర్ సకలి తిక్కన, కురువ నర్సింహులు బత్యలయా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక..

అయిజ : కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను ఇస్తుందని మాజీ శాసనసభ్యులు, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ అన్నారు. పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- మాజీ ఎమ్మెల్యే సీత దయాకర్ రెడ్డి

ఊట్కూర్ : అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ మక్తల్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరిని గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే కొత్తకోట సీత దయాకర్ రెడ్డి అన్నారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీహరి తో ఆమె ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి పల్లె అభివృద్ధి జరగాలన్న కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు విగ్నేశ్వర్ రెడ్డి మాజీ ఎంపీపీ మణెమ్మ మోహన్ రెడ్డి కొక్కు శంకర్ పాల్గొన్నారు.



బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించండి

ఊట్కూర్ : బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ఓడించాలని సీపీఐఎంఎల్ ప్రజాపంథా పార్టీ మండల కార్యదర్శి రామాంజనేయులు, కనకరాయుడు , డివిజన్ నాయకులు చెన్నప్ప అన్నారు. శనివారం మండలం కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ , గాంధీనగర్ , వెంకంపేట్ తదితర ప్రాంతాల్లో కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. ఊట్కూర్ అమీన్పూర్, పెద్దజట్రం గ్రామాల్లో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు విస్తృతంగా పర్యటిస్తూ సభలు నిర్వహిస్తూ ఫాసిస్టు బీజేపీ నిరంకుశ బీఆర్ఎస్ పార్టీలను ఓడించాలని, ప్రజాస్వామిక శక్తులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హనుమంతు ,మైబు నరసింహ , రాజు అంజప్ప తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులే చిట్టెంని గెలిపిస్తాయి : సర్పంచ్

ఊట్కూర్ : అభివృద్ధి, సంక్షేమ పథకాలు మక్తల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డిని గెలిపిస్తాయని ఊట్కూర్ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి , బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎకంపేట్ , వడ్డెగిరి ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను ప్రజ లకు వివరించి బీఆర్ఎస్ మక్తల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిట్టెం రామ్మోహ న్‌రెడ్డి గెలుపు కోసం కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఊట్కూర్ టౌన్ బీఆర్ఎస్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ , నాయకులు రహీం గంగాధర్ చారి, ఆనంద్, సుభాష్, బాలు పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జీగా తుమ్మల రవి

గట్టు : గద్వాల అసెంబ్లీ ఎన్నికల ఇన్చార్జిగా జాతీయ కాంగ్రెస్ కేకేసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి రవి నాయుడును కాంగ్రెస్ అధిష్టానం..నియమించింది. ఈ సందర్భంగా రవినాయుడు మాట్లాడుతూ తనను నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు తన వంతు కృషి చేస్తానని అన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన జగన్నాథ్‌రెడ్డి

కోస్గి : కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మామ జగన్నాథ్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. మిర్జాపూర్‌కి చెందిన మాజీ ఆర్డీడీ జగన్నాథ్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో శని వారం జూబ్లీహిల్స్‌లోని టీపీసీసీ ప్రె సిడెంట్ రేవంత్‌రెడ్డి నివాసంలో పార్టీలో చేరారు.

నవతెలంగాణ

అగ్రజులతో బీసీల పోరు

- బరిలో శ్రీహరి, శ్రీనివాస్‌గౌడ్, సరిత, జైపాల్‌యాదవ్‌లు
- ఆ నాలుగు నియోజక వర్గాలలోనే పోటీ
- టీఆర్ఎస్ కాంగ్రెస్ నుంచి చెరో రెండు సీట్లు
- రెడ్డి బీసీల మధ్యనే పోటీ
- బీసీల చూపు ఆ నాలుగు నియోజక వర్గాలవైపు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో 12 నియోజకవర్గాలున్నాయి. అందులో 2 దళిత సమాజిక వర్గాలకు కెటాయించారు. మిగితా 10 జనరల్ కేటగిరి కింద ఉన్నాయి. జనాభాలో 55 శాతానికి మించి ఉన్న బీసీలకు విస్మరించి టికెట్లను పంపిణీ చేశారు. అందుకే ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్,బీఆర్ఎస్ 10 స్థానాలకు గాను కేవలం రెండు స్థానాలలోనే అవకాశం కల్పించారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గం నుంచి మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు మరోసారి బీఆర్ఎస్ నుంచి అవకాశం కల్పించారు. ఇతనికి పోటీగా గతంలో బీజేపి నుంచి గెలిచిన మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పోటీ పడుతున్నారు. ఇక్కడ ఇప్పటికే రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారంతా యెన్నం శ్రీనివాస్‌రెడ్డికే ఓటేయాలని తీర్మానం చేసుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఇక్కడ బీసీ సామాజిక వర్గానికి చెందిన శ్రీనివాస్‌గౌడ్‌కు బీసీలు ఏమేరకు మద్దతు తెలుపుతారో చూడాలి. కల్వకుర్తి నుంచి గుర్క జైపాల్‌యాదవ్ బీఆర్ఎస్ తరుపున పోటీ పడుతున్నారు. ఇతను వరుసగా పలుమార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అనుభవం ఉంది. ఇతనికి సౌమ్యుడు,మృదు స్వభావం కల్గిన వక్తిగా పేరున్నది. ఇతనికి కాంగ్రెస్ నుంచి కసిరెడ్డి నారాయణరెడ్డికి టికెట్ ఇచ్చారు. ఇతనికి రెడ్డి, మైనార్టీలు, బీసీల మద్దతు సైతం ఉంది. ఒకరి అధికార పార్టీ కాగా మరొకరు ప్రతి పక్ష కాంగ్రెస్‌కు చెందిన వారు. ఇరువురిలో ఎవరిని ప్రజలు ఆశీర్వదించారో చూడాలి. ఇక మక్తల్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి బరిలో నిలిచారు. ఇతను ఇప్పటికే ప్రజా వ్యతిరేకతను మూట గట్టుకున్నారు. ఇతనికి పోటీగా కాంగ్రెస్ అభ్యర్థి వాకిట శ్రీహరి ఉన్నారు. ఇతనికి బీసీ సమాజిక వర్గం హారతులు పడుతున్నారు. ముఖ్యంగా కొత్తగా రాజకీయాల్లోకి రావడమే గాక మంచి పేరున్న వ్యక్తి లౌకిక విధానాలకు కట్టుబడి ఉన్న నాకు ఓటేయాలని కోరుతున్నారు. అత్యంత బలం కల్గిన ముధిరాజ్ సామాజిక వర్గంతో పాటు బీసీలు, మైనార్టీలు ప్రభుత్వ వ్యతిరేక ఓటు బ్యాంకు నన్ను గెలిపిస్తుందని ఆయన దీమా వ్యక్తం చేస్తున్నారు. ఇక గద్వాల నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా తాజా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి మరోసారి బరిలో నిలిచారు. ఇతనికి పోటీగా కాంగ్రెస్ నుంచి సరిత తిరుపతయ్య రంగంలో ఉన్నారు.ఈమే గద్వాల జడ్పీ చైర్‌పర్సన్‌గా ఉన్నారు. అత్యధికంగా బీసీలున్న ఈ నియోజకవర్గంలో సరిత గెలుపు సునాయసం అయినా... అధికార పార్టీ ప్రకటించిన విజయాలు, అంతకు ముందు సంక్షేమ పథకాలు వంటివి ఆమె గెలుపును ఏమేరకు నిలువరిస్తాయో చూడాలి. నాలుగు నియోజకవర్గాల వైపు బీసీలు చూస్తున్నారు. సమాజంలో సగబాగం ఉన్న బీసీల గురించి మాట్లాడే వారే కరువయ్యారు. ఈతరుణంలో అసెంబ్లీకి బీసీ సమాజిక వర్గానికి చెందిన వారిని పంపాలని పలు బీసీ సంఘాలు పనిచేస్తున్నాయి. పలు పార్టీలు సైతం బీసీ నినాదం వినిపిస్తున్నా... వారి ప్రయోజనాల కోసం పనిచేయడం లేదు. అందుకే ఉమ్మడి జిల్లాలో నాలుగు స్థానాల్లో నిలిచిన బీసీకు చెందిన వారిని గెలిపిస్తారో లేదో చూడాలి.

తెలంగాణ వచ్చాకే మత్స్యకారుల అభివృద్ధి కృషి

- శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్, సమాచార, జల వనరులు, భూగర్భ గనుల శాఖ మంత్రి పట్టం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్.
- మత్స్యకారులకు మోటార్ సైకిళ్లు ,బొలెరో వాహనాలు.
- స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం కల్పిస్తాం





నవతెలంగాణ- కోస్గి

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాకే ముదిరాజుల అభ్యున్నతి కోసం మత్స్య శాఖ సొసైటీలను ఏర్పాటు ఆర్థికంగా లబ్ధి పొందుతున్నామని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్, సమాచార, జల వనరుల, సుగర్భ గనుల శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్‌లు అన్నారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఏబికే ఫంక్షన్ హాల్ లో ముది రాజుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్ర మానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ నుండి మత్స్యశాఖ కి అధికారం వచ్చేటట్లు చేసుకున్నాం.గత ప్రభుత్వాలు ముదిరాజులకు ఒక్క రూపాయి అయినా ఇచ్చాయా.. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక మత్స్యకారుల కోసం వెయ్యి కోట్లు మంజూరు చేశారని అన్నారు. మత్స్యకారుల కోసం మోటార్ సైకిల్లు,బులోరో వాహనాలు సైతం పంపిణీ చేశారన్నారు. పుణ్యక్షేత్రాల్లో సైతం ముదిరాజుల భవనాలు నిర్మించేందుకు కృషి జరుగుతుందన్నారు. పాలమూరు జిల్లాలో పండగ సాయన్న విగ్రహాన్ని ఆవిష్కరించు కున్నామన్నారు. జనాభా ప్రాతిపదికన రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో ఉన్నత అవకాశాలను కల్పిస్తామన్నారు.కొడంగల్ లో 1.16 ఎకరాల విస్తీర్ణంలో రూ. 2 కోట్లతో మత్స్యకార భవనాలు మంజూరు చేశాము. కోస్గిలో 30 లక్షలతో ముది రాజుల భవనం శంకుస్థాపన చేశామన్నారు. ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లి చేప పిల్లల డబ్బులు మత్స్యకార సంఘాలకు ఇచ్చేలా కృషి చేస్తా మన్నారు.రాబోయే రోజుల్లో చెరువులు, కుంటల్లో చేప పిల్లలు విడిచే కార్యక్రమం చేపడుతామని త్వరలోనే 609 జీవో అమల య్యేలా చర్యలు తీసుకుంటామన్నారు.చెరువులు, కుంటలపై మత్స్యకారులకే హక్కు కల్పించేలా సీఎం నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి మాజీ డిప్యూటీ మేయర్ బాబా పసియోద్దీన్, ఎన్నికల ఇంచార్జ్ కిషన్ రావు, ఫైనాన్షియల్ డైరెక్టర్ సలీం, మున్సిపల్ చైర్మన్ మేకల శిరీష రాజేష్ ,దౌల్తాబాద్ జడ్పిటిసి మైపాల్, మాజీ జెడ్పిటిసి బాల్ సింగ్, కౌన్సిలర్లు బాలేష్, మాస్టర్ శ్రీనివాస్ , మున్సిపల్ అధ్యక్షులు మేకల రాజేష్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కృష్ణ తదితరులు ఉన్నారు.

' పేట గడ్డపై దొరల ఆదిపత్యం ఇంకెన్నాళ్ళు '

నవతెలంగాణ- ధన్వాడ

నారాయణ పేట గడ్డపై దొరల ఆదిపత్యం ఇంకెన్నాళ్ళు అని బహుజన్ సమాజ్ పార్టీ నారాయణపేట జిల్లా ఇంచార్జీ ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ అన్నారు. ధన్వాడ మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ ధన్వాడ మండలం మైనార్టీ కన్వీనర్ మైముద్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ నారాయణపేట జిల్లా ఇంచార్జీ ఎలిగేండ్ల వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కుటుంబ రాజకీయం చేస్తుందన్నారు. ఒకటే కుటుంబానికి ఇంకెన్ని రోజులు ఓట్లు వేస్తారు. కాంగ్రెస్ పార్టీకి,బిఆర్ ఎస్ పార్టీకి ఓటు వేస్తే దొరల రాజ్యం వస్తుందన్నారు. అదే మన ఏనుగు గుర్తుకు ఓటు వేస్తే బహుజన రాజ్యం వస్తుందన్నారు.బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొదిగల శ్రీనివాసులు అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ నారాయణపేట అసెంబ్లీ నాయకులు .అరవింద్, ధన్వాడ మండల అధ్యక్షులు కావలి రవికుమార్ యాదవ్, మండల కోశాధికారి జడల బాలరాజు, సోషల్ మీడియా ఇంచార్జీ తిరుమలేష్, కురుమూర్తి, సురేష్ కుమార్,బాలస్వామి, బాలు, చిన్న తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

నాడు వలసలు.... నేడు వ్యవసాయం : ప్రత్యూష, తేజస్విని

నవతెలంగాణ- వనపర్తి

సాగునీరు లేక పంటలు పండక ఉన్న గ్రామాలను వదిలిపెట్టి ముంబై వంటి మహా నగరాలకు వలసల వెళ్లిన ప్రాంతం ఖిల్లా ఘనపురం మండలమని, అలాంటి మండలానికి సాగునీరు తీసుకుని రావడం వల్ల వలసలు చాలా వరకు తగ్గాయని మంత్రి నిరంజన్ రెడ్డి కూతుర్లు డాక్టర్ ప్రత్యూష, తేజస్విని అన్నారు. వారు స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్థనాధీశుల కాలంలో మండల కేంద్రంలో గణప సముద్రం ను నిర్మించడం జరిగిందని, వర్షాలు లేక చెరువు నిండని పరిస్థితి ఆనాటిదన్నారు. మం త్రి నిరంజన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని గణప సముద్రం కు నీటిని తీసుకుని వచ్చి అలుగులు పారించడం జరిగిందన్నారు. నాడు వలసలకు నిలయంగా ఉన్న గణపురం ను నేడు వ్యవసాయానికి అడ్డాగా మార్చడం జరిగిందని వారు గుర్తు చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రేపు కల్వకుర్తిలో సీఎం కేసీఆర్ పర్యటన

నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

రేపు కల్వకుర్తి పట్టణంలో సీఎం కేసీఆర్ పర్యటించనున్నారు. టిఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్ కు మద్దతుగా ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. పట్టణ సమీపంలోని స్టేడియం వద్ద మధ్యాహ్నం మూడు గంటలకు జరిగే బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లను అధికార పార్టీ నాయకులు పూర్తి చేశారు. స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ సత్యం తదితర ముఖ్య నాయకులు సీఎం సభ వేదిక సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. నియోజకవర్గ నలు మూలల నుంచి పెద్ద ఎత్తున జన సమీకరణ చేసేందుకు నాయకులు ఏర్పాట్లు చేశారు. ఇటీవల మంత్రి హరీష్ రావు కల్వకుర్తిలో పర్యటించగా, మరో మంత్రి కేటీఆర్ ఆమనగల్లు పట్టణంలో జరిగిన ఎన్నికల బహిరంగ సభలో పాల్గొన్నారు. మరోసారి కేసీఆర్ హాజరవుతున్నారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా అగ్ర నాయకులు ఒకరి తర్వాత ఒకరు కల్వకుర్తికి క్యూ కడుతున్నారు.

ఎమ్మెల్యే బీరం గెలుపు లక్ష్యంగా పనిచేయాలి

నవతెలంగాణ-వీపనగండ్ల



కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని తూము కుంట సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్, తూముకుంట ఎంపీటీసీ రాము, బీఆర్ ఎస్ మండల నాయకులు ఎద్దుల సురేం దర్ రెడ్డి, ఎండి సర్దార్, అన్నారు మండల కేంద్రంతో పాటు, తూముకుంట సంగినేనిపల్లి, బొల్లారం పుల్గర్ చర్ల, గోపాల్ దిన్నె గోవర్ధనగిరి కల్వరాళ్ల, రంగవరం పలు గ్రామాలలో కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి గెలిపించాలని ఆ గ్రామాల ప్రజాప్రతినిధులు కార్యకర్తలు జోరుగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కారు గుర్తుకు ఓట్లు వేసి ఆయన గెలుపుకు లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వీపనగండ్ల ఎంపిటిసి భాస్కర్ రెడ్డి, మండల కొల్లాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాపల సాయిబాబు కర్ణాకర్ రెడ్డి ఏ టూరి కురుమయ్య , నారాయణ రవీందర్ రెడ్డి కోటిరెడ్డి బాబు రెడ్డి తిరుపతయ్య కోదండం, యాదవ స్వామి శేఖర్ బిచ్చన్న , లక్ష్మయ్యఎత్తం బాలస్వామి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు

6 గ్యారంటీ పథకాలతో ప్రజలకు ఎంతో మేలు

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

నవతెలంగాణ -కల్వకుర్తి



రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి విజయాన్ని ఎవరు అడ్డుకోలేరని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకిరెడ్డి రాఘ వేందర్ రెడ్డి అన్నారు. మాడుగుల మండ లంలోని దిల్వార్ ఖాన్ పల్లి గ్రామంలో శనివారం ఆయన స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో గడపగడపకు వెళ్లి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేస్తామని అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు ప్రతినెల 2500 ఇస్తామని, 500 కే వంట గ్యాస్ సిలిండర్ అందజేస్తామని, మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణించే సౌకర్యం కల్పిస్తామని అన్నారు. రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ చేస్తామని, రైతు భరోసా పథకం కార్యక్రమంలో గా భాగంగా ఎకరాకు 15 వేల రూపాయలు ఇస్తామని గుర్తు చేశారు. అధికార పార్టీ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కల్వకుర్తి నియోజకవర్గం ఆయన మండిపడ్డారు. ఆయనకు మరోసారి అవకాశం ఇస్తే నియోజకవర్గం అభివృద్ధి విషయంలో మరింత వెనుకబడిపోతుందని అన్నారు. నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలతో పాటు నియోజకవర్గంలో సాగునీటి ప్రాజెక్టుల ను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తామని అన్నారు. ఈ గ్రామానికి వెళ్ళిన ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చి బ్రహ్మరథం పడుతున్నారని గుర్తు చేశారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా అధికార పార్టీపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. ఆయన వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు ఉన్నారు.

జడ్చర్ల కుర్చీ కోసం పార్టీల ప్రచారాలు

- నువ్వా నేనా, సాయంత్రం కాంగ్రెస్,ఉదయం టిఆర్ఎస్‌లో చేరికలు
- ఎన్నికల ప్రచారంలో కూలీలకు ఉపాధి



నవతెలంగాణ - బాలానగర్

జడ్చర్ల నియోజకవర్గం పైన అందరూ చూపు జడ్చర్ల పైన ఉండటంతో అధికార పార్టీకి చెందిన టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లక్ష్మారెడ్డి గిరిజన తండాల సహితం అన్ని గ్రామాలలో ఎన్నికల ప్రచారం గెలుపు ధీమాతో నిర్వహి స్తున్నాడు ఒక్కొక్క మండలంలో రెండు గ్రూపులుగా విడిపోయి ఇంటింటా ఎన్నికల ప్రచారం కార్యకర్తలు అభిమానులు ఎన్నికల ప్రచారం నిర్వహి స్తున్నారు. గెలుపే ధీమగా ప్రచారం కోటపోటీగా నిర్వహి స్తున్నారు.బాలానగర్ మండ లంలోని మోతీగనాపూర్. ఊడిత్యాల,.వీరన్న పల్లి గుండెడు, నేరేళ్లపల్లి, పలు గ్రామాలు టిఆర్ఎస్‌కు మొగ్గుచూపుతున్నారు. లక్ష్మారెడ్డి చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తున్నారు. రైతులకు 24 గంటల విద్యుత్ రైతు బీమా రైతు భరోసా గ్రామాలలో సీసీ రోడ్లు ఇంటింటికి నల్ల నీరు అందించిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని ఆయన పనిచేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలని వేడుకుంటున్నారు.

గెలుపే ధీమగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుంది

కాంగ్రెస్ పార్టీ మినీ పోస్టల్ ఆరు సూత్రాల పథకాన్ని అమలు చేస్తూ ప్రజలలో మార్పు వచ్చిందని కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఆ పార్టీ జడ్చర్ల నియోజకవర్గం అభ్యర్థి జనంపల్లి అభివృద్ధి రెడ్డి ఎన్నికల ప్రచారంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. బాలానగర్ మండలంలో బోడజనంపేట. గౌతాపూర్,పెద్ద రేవెల్లి. చిన్నారి పెల్లి ,మోదనపల్లి,తిరుమలగిరి, మాజీపూర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ముందంజలో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మండల పార్టీ అధ్యక్షులు గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.ప్రజలలో మార్పు వచ్చిందని ఈసారి జడ్చర్ల గడ్డ పైన కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని జనంపల్లి అనిరుద్ రెడ్డి భీమా వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అని నయోజకవర్గాల గెలిచి రాష్ట్రం ఏర్పాటు చేసుకుంటామని ఆయన అంటున్నారు.

ఎర్రజెండా పార్టీ అభ్యర్థులను అసెంబ్లీకి పంపుదాం

నవతెలంగాణ- వనపర్తి

ఎర్ర జెండా పార్టీ అభ్యర్థులను అసెంబ్లీకి పంపుదామని వనపర్తి జిల్లా కు చెందిన ప్రజా సంఘాల నాయకులు రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. వామపక్ష, ప్రజాతంత్ర, లౌకిక,సామాజిక ప్రజాసంఘాలు బల పరిచిన ప్రజానాయకుడు, సీపీఐ(ఎం) అభ్యర్థి జూలకంటి రంగన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మిర్యాలగూడ పట్టణంలో వనపర్తి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మిర్యాలగూడలో ఇంటింటి ప్రచారంలో వనపర్తి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము, సీఐటీయూ, సీపీఐ(ఎం), ఐద్వా, ఎస్ఎఫ్ఐ నాయకులు బొబ్బిలి నిక్సన్, పరమేశ్వరాచారి, సాయిలీల ఇతర నాయకులతో కలిసి మిర్యాలగూడ టౌన్ లో ప్రచారం నిర్వహించారు. పోరాటాల పురటి గడ్డ, మిర్యాలగూడ ముద్దుబిడ్డ, ప్రజల మనిషి, కార్మిక కర్షక పీడిత ప్రజల గొంతుక, అందరివాడు, నిస్వార్థ ప్రజా సేవకుడైన జూలకంటి రంగన్నను గెలిపించి అసెంబ్లీకి పంపుదామన్నారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకే ఓటు వేసి భారీ మెజార్టీని ఇవ్వాలని వారు ఓటర్లను అభ్యర్థించారు.

పూరీలు వేస్తూ మెగా రెడ్డి సతీమణి ప్రచారం



వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని 26 వార్డులో శనివారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తుడి మెగా రెడ్డి సతీమణి తూడి శారద రెడ్డి హెూటల్లో పూరీలు వేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించినటువంటి ఆరు పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సవాయి గూడెం సర్పంచి సువర్ణము కౌన్సిలర్ లక్ష్మీ రవి యాదవ్ 8వ వార్డు కౌన్సిలర్ విభూది నారాయణ మేస్త్రి రాము యాదవ్ కో ఆప్షన్ సభ్యులు కైరన్ షఫీ రాము రఘు యాదవ్ డాక్టర్ భాషా నాయక్ కృష్ణ నరేష్ వెంకటేష్ కాలనీవాసులు పాల్గొన్నారు

సీఎం సభకు బందోబస్తు

కోస్గి : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 22న కోస్గి మున్సిపాలిటీ కేంద్రంలో జరిగే బహిరంగ సభకు బందోబస్తు ఏర్పాట్లను నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభాస్థలి, గ్యాలరీలు, ఎలిప్యాడ్ ఏర్పాటు చేసే స్థలాలను, పార్కింగ్, ట్రాఫిక్ డైవర్షన్ ఏర్పాట్లను పరిశీలించామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా ముందస్తు భారీ కేట్స్, తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు కారు. డిఎస్పీ సత్యనారాయణ, సిఐ జనార్ధన్, శ్రీనివాసులు, ఉన్నారు.

ఊరురా కాంగ్రెస్ ప్రచారం



నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం రాయిచెడి గ్రామంలో శనివారం ఎన్నికల ప్రచారం ఘనంగా ప్రారంభించి తాడూర్, తిప్పాపూర్, తిరుమ లపూర్ గ్రామాలలో డీసీసీ అధ్యక్షులు అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిక్కుడు, వంశీకృష్ణ కు నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారం సందర్భంగా మాట్లాడుతూ..పదేండ్ల అహంకారం పోవాటే పదేండ్ల అవినీతిని తరమాలంటే మార్పు కావాలి కాంగ్రెస్ రావాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. కాబట్టి ప్రజలరా ఒక్కటే ఆలోచన చెయ్యండి. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి తెలంగాణ రాష్టం ఏర్పాటు చేసింది అదేవిధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశ పెట్టింది. ఇప్పుడు కూడా అధికారం లోకి వచ్చిన వెంబడే అభివృద్ధి చేసి ఆరు గ్యారంటీలు ,అనేక పథకాలు మేనిఫెస్టో లో పొందుపర్చడం జరిగింది .కాబట్టి హస్తం గుర్తుకే మన ఓటు కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఉప్పునుంతల మండలం అధ్యక్షులు కట్ట, అనంత రెడ్డి,జడ్పీటీసీ అనంత ప్రతాప్ రెడ్డి, ఎంపిపి అరుణ నర్సింహా రెడ్డి, గ్రామ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ యవకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయండి: నాగం

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్ కర్నూల్: మార్కండేయ ఎత్తిపోతల పథకం నుంచి నీళ్లు దుంకుతుంటే చాలా సంతోషమేసిందని.. నాగర్ కర్నూల్ నియోజకవర్గ ప్రజలకు ఈ ప్రాజెక్టుతో ఎంతో మేలు జరగనుందని మాజీ మంత్రి డా. నాగం జనార్ధన్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. మార్కండేయ ప్రాజెక్టు ద్వారా 8 వేల ఎకరాలకు నీళ్లు అందుతాయన్నారు. బీడు భూములకు నీళ్లు అందిస్తానని ప్రజలకు ఇచ్చిన మాటను సీఎం కేసీఆర్ నిలబెట్టుకున్నారని ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. ఆదివారం జరిగే ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ప్రతి ఓటరును కోరుతున్నట్లు తెలిపారు.నాగర్ కర్నూల్‌లోని తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివిధ అంశాలపై నాగం మాట్లాడారు. ప్రాంతీయ పార్టీలతోనే సుస్థిర ప్రభుత్వం..ప్రాంతీయ పార్టీలతోనే సుస్థిరమైన ప్రభుత్వం ఏర్పడుతుందని, ఆ పార్టీలకే ప్రజలు ఓటేస్తారని డా. నాగం జనార్ధన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీ వలసదారులతో నిండిపోయిందని.. ఆ పార్టీ పునాది లేని ఇంటితో సమానమని పోల్చారు. ఓట్లు దన్నుకోవడానికి, ఒక ఆర్టిఫిషియల్ హైప్ క్రియేట్ చేయడానికి మాత్రమే కాంగ్రెస్ మ్యానిఫెస్టో ఉందని నాగం విమర్శించారు.

ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డిపై మండిపాటు..

ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి నిలకడ లేని మనిషి అని.. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయకుండా షుష్క వాగ్దానాలు చేస్తున్నారని మాజీ మంత్రి మండిపడ్డారు. ఒక పార్టీలో ఉంటూ మరో పార్టీకి ఓటేయాలని దామోదర్ రెడ్డి కోరడం నైతికమా? అని ప్రశ్నించారు. ఎన్నికల ఖర్చులకు ఏ కాంట్రాక్టరు డబ్బులిస్తున్నాడని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి తనపై చేస్తున్న దుష్ప్రచారాన్ని నాగం ఖండించారు. ఆనాడు గిరిజన నాయకుడిపై దాడి జరిగినప్పుడు తండ్రీ కొడుకులు ఎందుకు స్పందించలేదని నిలదీశారు.అలాంటి వారికి కాంగ్రెస్ టికెట్ ఇస్తే న్యాయం కాని తాను బాధితులకు మద్దతుగా నిలవడం అన్యాయమా? అంటూ ప్రశ్నించారు. పైగా, నాగం మద్దతు తమకు ఉందంటూ ప్రజల్లో దుష్ప్రచారం చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. తాను ఎన్నడూ వారికి మద్దతు ప్రకటించలేదని నాగం స్పష్టం చేశారు. ఒకరకంగా దామోదర్ రెడ్డి రాజకీయ వ్యభిచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు నాగం శశిధర్ రెడ్డి, అర్థం రవి, తిమ్మాజిపేట పాండు, బాలగౌడ్, తదితరులు ఉన్నారు.

అభివృద్ధిని చూడండి ..ఆలోచన చేయండి

- పెబ్బేరు మండలం ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- ప్రాంతీయ పార్టీతో పోటీ పడుతున్న జాతీయ పార్టీలు
- తొమ్మిదిన్నరేళ్లలో తెలంగాణ దశ మారింది
- మరోసారి అవకాశం ఇవ్వండి



నవతెలంగాణ- పెబ్బేరు

దేశాన్ని ఏలిన ఏలుతున్న జాతీయ పార్టీలు కాంగ్రెస్ బిజెపి అభివృద్ధి చెందిన తెలంగాణ ప్రాంతీయ పార్టీపై పోటీ పడడం హాస్యాస్పదంగా ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శనివారం పెబ్బేరు మండలం లోని పాతపల్లి, అయ్యావారిపల్లి, తిప్పా యపల్లి, గుమ్మడం, గుమ్మడం తాండ, యాపర్ల, బూడిదపాడు, ఈర్లదిన్నె, పెంచికల పాడు, జనంపల్లి, భూనదిపూర్, సుగుర్, కొత్త సూగూర్ గ్రామాలలో మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రెండు జాతీయ పార్టీలు తెలంగాణలో గడిచిన రెండు పర్యాయాలు దేశస్థాయిలో తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ అభివృద్ధి పథంలో తీసుకుపోవడాన్ని చూసి ఓర్వలేకే ప్రాంతీయ పార్టీపై పోటీ పడు తున్నారని విమర్శించారు. వనపర్తి నియోజక వర్గం లో తాను చేసిన అభివృద్ధిని చెప్పి ప్రజలను ఓట్లు ధైర్యంగా అడుగు తున్నా మని మంత్రి అన్నారు. ప్రతిపక్ష పార్టీలు చెప్పు కోవడానికి ఏది లేక ప్రజలకు మాయమాటలు చెబు తున్నారని దీన్ని ప్రజలు పట్టించు కోవద్దన్నారు.. కేంద్ర ప్రభుత్వం బీసీ గణన చేపట్టకుండా తెలంగాణలో బీసీ అభ్యర్థిని ముఖ్య మంత్రి చేస్తా మని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. అగ్రవర్ణాలకు కుటుంబంలో పుట్టిన నరేంద్ర మోడీ బీసీగా మార్చుకొని రాజ్యమేలుతున్నారని దీనిని జాతీయ కాంగ్రెస్ పార్టీ పట్టించు కోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. వనపర్తి లో నలభై సంవత్సరాలు రాజకీయంలో ఉన్న కాంగ్రెస్ నేత చిన్నారెడ్డి కి లేని గ్యారెంటీ తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు ఇస్తుందంటే ఎలా నమ్ముతారని ఆయన అన్నారు. కోట్లాది రూపాయలు రైతు బంధు ప్రజల ఖాతాల్లో వేసిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానికి అన్నారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసిన టిఆర్ఎస్ పార్టీ మరోసారి అవకాశం ఇస్తే అంతకు రెట్టింపు అభివృద్ధి చేస్తామన్నారు.సీఎంఆర్ఎఫ్, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు వచ్చినప్పుడు అందరిని ఇంటికి పిలిపించి నాకు ఉన్నంతలో టిఫిన్, భోజనం పెట్టి మీ అందరి మధ్యలో మీతో కలిసి భోజనం చేసి మీ కుటుంబ సభ్యునిలా మీతో ఉన్నాను.భవిష్యత్తు లో కూడా అలాగే ఉంటాను అన్నారు.తెలంగాణ రాకముందు తెలంగాణ వచ్చినంక తరువాత మారిన జీవన పరిస్థితులు మీ కళ్ల ముందు కనిపిస్తున్నాయి అన్నారు. సాగునీటికి, కరెంట్ కు డోకా లేదు పంటకు ఎదురు పెట్టుబడి ఇచ్చి పంటలు పండిన తరువాత కొనుగోలు కేంద్రాలను ఏర్పార్టు చేసి పంటలను కొని నేరుగా రైతుల ఖాతాలో జమ చేస్తున్నది ఒక్క కెసిఆర్ ప్రభుత్వమే అని గుర్తు చేసుకోవాలన్నారు. కంట్రోల్ షాప్ లో ఎన్నికల తరువాత దొడ్డు బియ్యం స్థానంలో పేదలకు సన్నబియ్యం ఇవ్వడం జరుగుతుంది అన్నారు. పింఛన్లు, రైతుబంధు పెంచడం తో పాటు సబ్సిడీ మొత్తం ప్రభుత్వం భరించి రూ 400 లకు సిలిండర్, భూమి లేని వాళ్లకు రూ.5 లక్షల కేసిఆర్ బీమా వర్తింప చేయడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పెద్దింటి పద్మా వెంకటేష్ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్ర స్వామి సింగిల్ విండో అధ్యక్షులు జి కోదండరామిరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు వనం రాములు యాదవ్ నాయకులు సర్పం చులు ఎంపీటీసీలు జి బుచ్చారెడ్డి రాజ వర్ధన్ రెడ్డి గోవిందు నాయుడు స్వాతి ప్రభాకర్ గౌడ్ రమాదేవి వనం గోవిందమ్మ జూదం వెంకటేష్ శ్రీనివాస్ రెడ్డి గోవింద్ వేణుగోపాల్ విక్రమ్ గౌడ్ ఆనంద్ సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మంత్రి సమక్షంలో పార్టీలో చేరికలు

పాతపల్లి గ్రామంలో 20 మంది గ్రామస్తులు, పెద్దమందడి మండలం చిన్న మందడి గ్రామం నుండి 60 మంది వివిధ పార్టీల నాయకులు చేశారు. గుమ్మడం గ్రామంలో వేరు వేరుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు.

షాట్ బాల్ క్రీడాకారుడికి సన్మానం

పాతపల్లి గ్రామానికి చెందిన లోకేష్ నాయుడు షాట్ బాల్ క్రీడలో రాణించి దేశం తరపున విదేశాలకు వెళుతున్న సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అభినందించి సన్మానించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
నాగర్ కర్నూల్
ఆదివారం | నవంబర్ 19, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండలలో పరిధిలోని కొత్త యాపట్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీని వీడి ఎంపీపీ సూర్యపేట గౌడ్, మాజీ ఎంపీటీసీ దండు నరసింహ ఆధ్వర్యంలో మాజీ మంత్రి జూపల్లి కృష్ణా రావు సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో యాపట్ల గ్రామ సర్పంచ్ బొల్లె దేవేందర్, ఉప సర్పంచ్ మల్లయ్య వార్డ్ మెంబెర్స్ కృష్ణమ్మ, దేవేందర్, గోవిందమ్మ తో పాటు అదే గ్రామ లోని యువకులు దాదాపు 60 మంది నీ కాంగ్రెస్ పార్టీ లో చేరారు.అదేవిదంగా పాత యాపట్ల గ్రామానికి చెందిన, మాజీ వార్డ్ మెంబెర్ సురేష్ కుమార్, వెంకటేష్ గౌడ్, మహేష్, స్వామి, కాశిమ్ తోపాటు 20 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ శ్రీ సూర్య ప్రతాప్ గౌడ్ ,జడ్పీటీసీ మేకల గౌరమ్మ, చంద్రయ్య,మాజీ ఎంపీటీసీ నరసింహ, మండలతాజా, మాజీ ,ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

బీఎస్పీలో చేరికలు

నవతెలంగాణ- తాడూర్

తాడుర్ మండలం, ఆకునెల్లి కుదురు గ్రామానికి చెందిన యువకులు మరియు గ్రామ పెద్దలు బిఆర్ఎస్ కాంగ్రెస్ వీడి బిఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ.కొత్తపల్లి కుమార్ సమక్షంలో బహుజన్ సమాజ్ పార్టీ(బిఎస్పీ)లో చేరారు. కృష్ణయ్య వెంకటేశ్ ఉషయ్య వెంకటయ్య పరుష రాములు బాలయ్య యాదయ్య రమేష్ హరికృష్ణ, శివశంకర్ లకు బిఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్తపల్లి కుమార్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఇ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మహేష్ నాయకులు తిరుపతయ్య, వెంకటేష్, బంగారయ్యలు పాల్గొన్నారు

ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ తాడూర్

ప్రజా ఆశీర్వాద సభ జయప్రదం చేయాలి మండల చింతసత్తి మీసాల దేవయ్య మాట్లాడుతూ నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో ఎలక్షన్లలో భాగంగా మర్రి జనార్ధన్ రెడ్డి గెలిపించు కోవడానికి ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించుటకు తాడూరు మండల కేంద్రంలో తాడూరు గ్రామంలో,నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఉయ్యాలవాడ గ్రామ సమీపంలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో కాశి విశ్వనాథు ఫకీరయ్య శీను చంటి బాలస్వామి శంకర్ చెన్నయ్య సైదులు కురుమయ్య పాల్గొన్నారు

కాంగ్రెస్ తోనే పేదలకు మేలు

నవ తెలంగాణ -వంగూరు

కాంగ్రెస్ తోనే పేదలకు మేలు అని నాగర్ కర్నూల్ డి సి సి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు.వంగూరు మండలంలోని మాచినోనిపల్లి వెంకటాపూర్ ఉప్పలపాడు చౌదర్పల్లి పోల్కంపల్లి గ్రామంలో ప్రచార కార్యక్రమంలో భాగంగా నాగర్ కర్నూల్ డీసీసీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ముమ్మరంగా ప్రచారాన్ని నిర్వహించారు. ఉప్పలపాడు గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ వర్గీ వారు 50 మంది వరకు టిఆర్ఎస్ కార్యకర్తలు ఎమ్మెల్యే గువ్వల బాలరాజు వ్యవహార శైలి వైఖరి నచ్చకపోవడంతో బీఆరెస్ పార్టీకి రాజీనామా చేసి డీసీసీ అధ్యక్షులు అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. అచ్చంపేటలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీ అని వంశీకృష్ణ గెలుపుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పండిత్ రావు సర్పంచ్ మల్లయ్య పరశు రాములు జడ్పిటిసి కెవియన్ అసెంబ్లీ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య పాండురంగారెడ్డి అల్వాల్ రెడ్డి రంగారావు నారాయణరెడ్డి వెంకటయ్య వి జంగయ్య షేర్ ఖాన్ గెల్వాల్ రావు యాదగిరిరావు నాయకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ -వంగూరు

వంగూరు మండలంలోనీ సర్వారెడ్డిపల్లి తండా నర్సంపల్లి జాజాల పోల్కంపల్లి గ్రామాలలో ప్రచారం ముమ్మరంగా కొనసాగిస్తున్నట్లు సర్పంచ్ బుజ్జి సూర్య నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాలలో గడప గడప తిరుగుతూ ముమ్మరంగా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ శ్రేణులు గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

సుంకిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం..

వెల్దండ : వెల్దండ మండల చౌదర్ పల్లి గ్రామంలో...

కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి , గ్రామ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల మేనిఫెస్టో ని,మరియు ఆరు గ్యారంటీలను వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి కల్వకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణ రెడ్డి గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందాంమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో.కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తనిఖీలు ముమ్మరం చేయండి : కలెక్టర్



నవతెలంగాణ కంద నూలు

ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో తనిఖీలు కట్టుదిట్టం చేయాలని, పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేసి ఓటర్లకు స్లిప్పులు పంపిణీ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి ఉదయ్ కుమార్ ఆదేశించారు. శనివారం సాయంత్రం మంతటి గడ్డ, తాడూర్ మేడి పూర్ వద్ద గల సర్వేలైన్స్, (ఎస్-ఎస్‌టీ), బృందాల చెక్ పోస్ట్ తనిఖీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ ఆకస్మికంగా సందర్శించారు. వాహనాల తనిఖీ, జప్తులపై అధికారులకు పలు సూచనలు చేశారు. చెక్ పోస్టుల వద్ద తనిఖీలు పక్కాగా నిర్వహించాలని, తనిఖీ సమయంలో నగదు, మద్యం, రాజకీయపార్టీల ఉచితాలు, తదితర అంశాలపై దృష్టి సారించాలన్నారు. నగదుకు సంబంధించి రూ.50వేల కంటే ఎక్కువ రూ.10 లక్షలవరకు రసీదులు చూపించాలని, రూ.10 లక్షలు దాటితే సంబంధిత రసీదులు ఉన్నప్పటికి నగదు, వాహనాన్ని జప్తు చేయాలని ఆదేశించారు. మద్యం, బంగారం, తదితర వస్తువుల విలువ రూ.50వేల వరకు ఉంటే ఎలాంటి జప్తు అవసరం లేదని, రూ.50 వేలకు మించి రూ. 10లక్షల లోపు ఉంటే అనుమతులు చూపించాలన్నారు.అనంతరం తాడూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ కేంద్రం 247 మరియు,248 పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు.

కొల్లాపూర్‌కు స్వేచ్ఛ వాతావరణం తీసుకొద్దాం

కొల్లాపూర్ : కొల్లాపూర్ పట్టణ కేంద్రానికి చెందిన జూపల్లి ముఖ్య అనుచరుడు బాల స్వరూప్ పెంట్లవెల్లి మండల కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ షఫీ ఉల్లా, మండలం మైనారిటీ ప్రెసిడెంట్ ఫిరోజ్, బీసీ సెల్ తాలూకా ప్రెసిడెంట్ కృష్ణ ప్రసాద్, పెంట్లవెల్లి కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త హలీం పాన్‌గల్ మండలం శాగాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన సుధాకర్ తో పాటు మాజి ఎంపిటిసి సింగన్న యాదవ్ మాజి సర్పంచ్ బలరాం నాయక్ వారితో పాటు 80 నాయకులు, కార్యకర్తలు.. గ్రామ సర్పంచ్ మౌనిక తిరుపతయ్య , రంగినేని అభిలాష్ రావు, డాక్టర్ కురువ విజయ్ కుమార్ , దారా సింగ్ ఆధ్వర్యంలో శనివారం బీరం హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

విద్యార్థుల నైపుణ్యత పై అవగాహన

నవతెలంగాణ బిజినేపల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కళాశాల విద్యా కమిషనర్ వాకిడికరణ ఆదేశానుసారం ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లల సర్వతో ముఖ అభివృద్ధిపై ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి వినుత కార్యక్రమం పిల్లల కోసం నమోదు చేసుకున్న వాలంటరీలను ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాలెం లోని జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సి నాగరాజ్ రామకృష్ణ మరియు ప్రిన్సిపాల్ విద్యా రాణి అవగాహన కల్పించారు. అనంతరం పిల్లల కోసం శిక్షణ కార్యక్రమంలో పేరు నమోదు చేసుకొని శిక్షణ పొందినటువంటి విద్యార్థులకు వారికి వివిధ కళా వివిధ స్కూల్లో బోధించడం కోసం సమర్పణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ విద్యా రాణి అదే విధంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ సి నాగరాజు మరియు రామకృష్ణ మరియు శివ, మనోజ్ కుమారు కళాశాల అధ్యాపక అధ్యాపక బృందం పాల్గొన్నారు.

కేసీఆర్ సభను విజయవంతం చేద్దాం. : ఎమ్మెల్యే

నవ తెలంగాణ- వెల్దండ

కల్వకుర్తి ఆదివారం నిర్వహించే కే సిఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్, ఇంఛార్జి గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం పెద్దా పూర్ గ్రామంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, గోలి శ్రీనివాస్ రెడ్డి లు మాట్లాడుతూ.. ప్రజ ప్రతినిధులు,నాయకులు పార్టీలు మారినంత మాత్రనా ప్రజలు మారారని అన్నారు. ప్రతి పక్ష పార్టీలు అర్థం లేని మాటలు మాట్లాడు తున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో బిఆర్ ఎస్ ప్రజా ప్రతినిధులు , నాయకులు , వెంకటేశ్వర్ రావు , భాస్కర్ రావు,మాజి సర్పంచ్ శంకర్ నాయక్ , శ్రీశైలం , పాల్గొన్నారు.



బీఎస్పీ ఇంటింటి ప్రచారం

నవ తెలంగాణ -బిజినేపల్లి.

మండలంలో సాయింపల్లి గ్రామంలో బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఏనుగు గుర్తును ప్రజలకు తెలియజేస్తూ అదేవిధంగా బీఎస్పీ పార్టీ పేదల పార్టీ అని పేద విద్యార్థులకు విద్యతోపాటు నాణ్యతమైన విద్యను అందిస్తుందని జిల్లా ప్రధాన కార్యదర్శి బోనాల రామచందర్ తెలిపారు .కార్యక్రమంలో బిజినాపల్లి బీఎస్పీ మండల అధ్యక్షులు పానుగంటి రామచందర్ బోనాసి భాస్కర్ ముల్గర నాగరాజు శ్రీహరి వట్టెం హరిహరన్ దయాకర్ అంజి అర్జున్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

ఆర్థిక సహాయం అందజేత

తిమ్మాజిపేట : ఎంఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు ద్వారా బాధిత కుటుంబానికి పదివేల ఆర్థిక సాయం అందజేసినట్లు ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షుడు కిల్లె మల్లయ్య సీనియర్ నాయకులు చెన్నయ్య తెలిపారు.చేగుంట గ్రామానికి చెందిన ఉప్పరి వేముల తిరుమల కొండ కూతురు సువర్ణ వివాహం సందర్భంగా వారి కుటుంబానికి ఎంఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గ్రామ అభివృద్ధి ప్రదాత మారేపల్లి సురేందర్ రెడ్డి పది వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో గడ్డం చెన్నయ్య మారేపల్లి వెంకట్ రెడ్డి ఉన్నారు.

జర్నలిస్టులకు ఎర్రజెండా అండ

నవతెలంగాణ - అచ్చంపేట

పేదల పక్షాన వారి సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేస్తున్న సందర్భంలో వార్త సేకరణ కోసం వచ్చిన జర్నలిస్టుల స్థితిగతులను సీపీఐ(ఎం) పరిశీలించింది.నవంబర్ 30న జగనన్న అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే 20 అసెంబ్లీ స్థానంలో పోటీ చేస్తున్నది. అన్ని రాజకీయ పార్టీలు మేనిఫెస్టో ప్రకటించి, ప్రజల ఆదరణ పొందవలసిన అవసరం ఉంటుంది. అందరూ భాగంగానే సీపీఐ(ఎం) పార్టీ మేనిఫెస్టోలో జర్నలిస్టుల అంశాలు పొందుపరచడం జరిగింది. జర్నలి స్టులకు ఇంటి స్థలాలు, అర్హులైన జర్నలిస్టులకు పెన్షన్స్ సౌకర్యం, కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సౌకర్యం కల్పిస్తామని మేనిఫెస్టోలో పొందుపరచడం జర్నలిస్టుల కు శుభ పరిణామం. సుదీర్ఘంగా జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారు. రాజకీయ పార్టీలు సమస్యలను పరిష్కరించడం లేదు. ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో సీపీఐ(ఎం) పార్టీ తమ మేనిఫెస్టోలో జర్నలిస్టుల సమస్యలను అంశాలను ప్రవేశపెట్టినందుకు సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంకు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి కాలూరి శ్రీను కృతజ్ఞతలు తెలిపారు.

మర్రి గెలుపు కోసం విస్తృత ప్రచారం

నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండల కేంద్రంలో శనివారం గ్రామ సర్పంచ్ వేణుగోపాల గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి గెలుపు కొరకై గడప గడప తిరుగుతూ బిఆర్ఎస్ మేనిఫెస్టో వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయ్యాలని అభ్యర్థించారు. మండల కేంద్రంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ మరోసారి గెలిస్తే ఇంకా అభివృద్ధి జరుగుతుందని ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ రజాక్ బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు సలావుద్దీన్ మార్కెట్ డైరెక్టర్ వెంకటేష్ స్వామి వహీద్ ప్రశాంత్ హైమద్ శివ శేఖర్ ఎరం లక్ష్మణ్ కేశవులు వెంకటేష్ రమకాంత్ హరీష్ చారి సోషల్ మీడీయ వారియర్స్ తదితరులు పాల్గొన్నారు.

20న ఇంటర్వ్యూలు

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల టి.జి.పి నందు సోషల్ సబ్జెక్టు పోస్టు ఖాళీగా ఉందని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ అకుల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టుకు బీఏ, బీఈడీ తెలుగు మేదలాడజీ కలిగిన అభ్యర్థులు కావాలని ఆసక్తిగల అర్హత కలిగిన వారు ఈనెల 20వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం1 గంట వరకు డెమోకు హాజరుకావాలని, అదేవిధంగా హాజరు కావలసిన అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని ఆయన తెలిపారు. ఏమైనా సందేహాలు ఉంటే ఈ ఫోన్ నెంబర్ ను సంప్రదించవలసిందిగా 7995010618 ఆయన కోరారు .

నేడు కొల్లాపూర్ లో ప్రజా ఆశీర్వాద సభ

నవతెలంగాణ -వీపనగండ్ల

కొల్లాపూర్ పట్టణంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించడం జరుగుతుందని ఎంపీపీ కమలేశ్వరరావు, తుంకుంట సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్, జడ్పిటిసి మాధురి కిరణ్ గౌడ్, వీపనగండ్ల ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, ఒక ప్రకటనలో పేర్కొన్నారు, కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి ఎన్నికల ప్రచార కార్య క్రమంలో భాగంగా ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కెసిఆర్ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు మండలంలోని గ్రామాల్లోని ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
ఆదివారం | నవంబర్ 19, 2023 | www.navatelangana.com

ఘనంగా అలంకరణ ఊరేగింపు మహోత్సవం

• పూజలు చేసిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి



మదనాపురం : తెలంగాణ పేదల తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన కురుమూర్తి స్వామి జాతరలో నేడు ఉద్దాల వేడుకలు జరుగనున్నాయి. శనివారం ఆత్మకూర్ మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో వెంకటేశ్వర స్వామికి అలంకరించేందుకు భద్ర పరిచిన ఆభరణాలను మక్తల్, దేవరకద్ర శాసన సభ్యులు చిట్టెం రామ్ మోహన్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి అధ్వర్యంలో బయటకు తెచ్చి ర్యాలీ నిర్వహించారు. ఆ తరువాత కొత్తపల్లి, దుప్పల్లి గ్రామాల మీదుగా అలంకరణను భక్తి శ్రద్ధలతో రామాలయంలో పూజలు గావించి ఊరేగింపుగా తీసుకెళ్ళి అమ్మాపూర్ గ్రామంలోని ముక్కెర వంశీయులు రాజా రామ్ భూపాల్ ఇంట్లో గంట పాటు వేద పండితుల సమక్షంలో పూజలు చేశారు. అనంతరం బందోబస్తు మధ్యలో ఆభరణాలను స్వామి వారికి సమర్పించారు. తండోప తండాలుగా వచ్చిన ప్రజల మధ్య అలంకరణ ఊరేగింపు ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు,ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

జోరుగా కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-వీపనగండ్ల

మండలతో పాటు గోపాల్దిన్నె, గోవర్ధనగిరి, కల్వరాళ్ల పుల్గర్చర్ల, వల్లభాపురం తూముకుంట, సంపత్ రాంపల్లి, నాగర్ల బండ తండ బొల్లారం, పుల్గర్ చర్ల , సంగి నేనుపల్లి పలుగ్రామంలో కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీమంత్రి జూపల్లి కృష్ణారావు గెలిపించాలని కోరుతూ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు వల్లభాపురం నారాయణరెడ్డి, ఎత్తం కృష్ణయ్య యాదవ్, ఎంపీటీసీల ఫోరం సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్, మండల అధ్యక్షులు డాక్టర్ గోదాల బీరయ్య యాదవ్ మండల సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, చక్ర వెంకటేష్, వెంకట రాజయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీని రానున్న ఎన్నికల్లో గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ గెలిచిన తర్వాత చేపట్టే కార్యక్రమాలను ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. కొల్లాపూర్ లో గతంలో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు హయాంలోనే కొల్లాపూర్ అభివృద్ధి చెందిందన్నారు, రైతులకు సాగునీరు, గోదాముల నిర్మాణం, సిసి రోడ్లు డ్రైనేజీలు, బీటీ రోడ్లు గ్రామాల అభివృద్ధి జరిగిందని అన్నారు ఎన్నికల్లో కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు చేయి గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు వైయస్ వెంకటయ్య, ఎస్ రవీందర్ రెడ్డి, నక్క విష్ణు, భరత్ రెడ్డి, కావలి మహేష్, గోపి, అఖిల్, నరసింహ, మీసాల మోహన్, చిన్నారెడ్డి, ధనుంజయుడు, గోవర్ధనగిరి మాజీ ఎంపీటీసీ పెంటయ్య, బి వెంకట స్వామి, సుధాకర్ రెడ్డి, కుమ్మరి వెంకటస్వామి, చుక్క కర్ణాకర్, కమ్మరి స్వామి, ఆకుల సురేష్, గట్టు నారాయణ, గట్టు రాజయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలోకి వలసల జోరు

• మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి



నవతెలంగాణ-వనపర్తి :నియోజకవర్గం లో జిల్లా కేంద్రంలో మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులను చూసి ప్రతిపక్షాల పార్టీల నుంచి నాయకులు స్వచ్ఛందంగా వచ్చి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి అన్నారు. శనివారం జిల్లా కేంద్రం లోని ఎన్టీఆర్ కాలనీ 26వ వార్డులో బీజేపీ మహిళా మోర్చా వనపర్తి జిల్లా కార్యదర్శి పగిడాల పద్మమ్మ, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్దపులి కిరణ్ కుమార్ 100 మంది మహిళలు, యువ కులు మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గెలుపు కోసం తామంతా అహర్నిశలు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, కౌన్సిలర్ జంపన్న యాదవ్, మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్, భాగ్యజంపన్న యాదవ్, సాయిలీల, లీలావతి, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

దళిత హక్కుల సాధనకు సంతకాల సేకరణ

నవ తెలంగాణ- ఆత్మకూరు

అమరచింత పట్టణంలో శనివారం దళిత హక్కుల సాధనకై , వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దళితుల హక్కుల సాధనకై కోటి సంతకాల సేకరణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు. యస్.అజయ్,. కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు, శ్యాం సుందర్,. డీహెచ్ పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.రవీందర్. లు మాట్లా డుతూ దళితుల రాజ్యాంగ హక్కుల సాధనకు డిసెంబర్ 4న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగంగా దేశ వ్యాప్తంగా దళితుల సమస్యలు కేంద్రం దృష్టికి తీసుకుపోయే విధంగా మన దేశ ప్రథమ



పౌరురాలు అయినటువంటి రాష్ట్రపతికి కోటి సంతకాలు సేకరించి అందజే యన్నట్లు వివరించారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో అడ్మిషన్స్ సంద ర్భంగా విద్యా హక్కు చట్టం ప్రకారం రిజర్వే షన్ అమలు చేయాలని . ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయా లని డిమాండ్ చేశారు. సంతకాల సేకరణలో లక్షలాదిమంది ప్రజలు స్వచ్ఛం దంగా పాల్గొని ఈ డిమాండ్ల సాధనకు తమవంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు సతీష్.రవి. తిరుమలి శ్రీను శాంసన్. రాజన్న వెంకటన్న. ఖాజా నాయకులు శ్యాంసుందర్. ఎర్రన్న వినోద్ . .తదితరులు పాల్గొన్నారు.

'పేదల బతుకులు మారాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలి'

నవతెలంగాణ- వీపనగండ్ల పేదల బతుకులు మారాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలని కర్ణాటక రాష్ట్ర బళ్లారి నియోజకవర్గ ఎమ్మెల్యే భరత్ రెడ్డి అన్నారు. శనివారం ఉమ్మడి మండలంలోని కొప్పునూరు గ్రామంలో కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీమంత్రి జూపల్లి కృష్ణారావు గెలిపించాలని కోరుతూ గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే భరత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీని రానున్న ఎన్నికల్లో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ గెలిచిన తర్వాత చేపట్టే కార్యక్రమాలను ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. కొల్లాపూర్‌లో గతంలో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ఉంటే బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులకు అభివృద్ధి చెప్పుకోలేక కాంగ్రెస్ పార్టీ వర్గీయులపై కేసులు నమోదు చేసి ఆనందం వ్యక్తం చేస్తున్నారని, రానున్న రోజుల్లో వారికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని



హెచ్చరించారు కొల్లాపూర్ ఎన్ని కల్లో ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు చేయి గుర్తుకు ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు అదేవిధంగా లక్ష్మీ పల్లి గ్రామంలో ఉమ్మడి మండల జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్ యాదవ్, మండల అధ్యక్షులు శేఖర్ యాదవ్ ఇంటింటికి తిరిగి ప్రచారాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో బళ్లారి కార్పొరేటర్ జగన్, బళ్లారి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కొప్పునూరు గ్రామ మాజీ సర్పంచ్ బీచుపల్లి యాదవ్ నాయకులు పాల్గొన్నారు.

రైతుల సౌకర్యార్థం కోసం వరి కొనుగోలు కేంద్రాలు



వీపనగండ్ల; రైతుల సౌకర్యార్థం కోసం ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేస్తుందని ఏపీఎం బిచ్చన్న అన్నారు. మండల పరిధిలోని పుల్గర్ చర్ల, కల్వరాల, వీపనగండ్ల గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు,శాంతమ్మ, ఏపీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సౌకర్యార్థం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ బాలరాజు ఏ ఈ ఓ రజిత, వీవో ఏలు, ప్రసాద్, నాగన్న, ఈశ్వరయ్య, ఆ గ్రామాల మహిళా సమైక్య అధ్యక్షు రాలు కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

ఆత్మకూరు : అమరచింత పట్టణంలో శనివారం సాయంత్రం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ చిట్టెం రామ్మోహన్ రెడ్డి ని బలపరుస్తూ బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలోని అంశాలను తెలియజే స్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో మండల పట్టణ వివిధ వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, పట్టణ అధ్యక్షులు నరసిహులు గౌడ్,రఫీ,రాజేశ్వర్ రెడ్డి, కమలాకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.



కాంగ్రెస్ అభివృద్ధి చేస్తే కమీషన్లకు బీఆర్ఎస్ అలవాటు పడ్డది

• ఓటుతో బుద్ధి చెప్పి జిఎంఆర్ ను గెలిపించండి

మదనాపురం : కాంగ్రెస్ పార్టీ ప్రజ ల సంక్షేమానికి బాటలు వేస్తే నేడు తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ నాయకులు కమీషన్లకు పథకాలను తాకట్టు పెడుతూ పాలనను భ్రష్టు పట్టించారని కాం గ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి జగదీష్ ఆరోపించారు. మదనాపురం మండలం లో శనివారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. ప్రాజెక్టులు, ఇందిరమ్మ ఇండ్లు, రుణ మాఫీ,అరోగ్య శ్రీ వంటి వాటిని అమలు చేస్తూ ప్రజల గుండెల్లో కాంగ్రెస్ చెరగని ముద్ర వేసుకుంటే తెలం గాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత బీఆర్ఎస్ ప్రభుత్వం కమీషన్ల ప్రభుత్వ ంగా మారీ తెలంగాణను లక్షల అప్పుల ఊబిలోకి నెట్టారన్నారు. మళ్లీ ఇందిరమ్మ రాజ్యం రావాలంటే ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మం డల ఉపాధ్యక్షులు వడ్డేకృష్ణ,నాయకులు మనివర్ధన్ రెడ్డి,వేమన్న, రామకృష్ణ, ఆవుల రాఘవేంద్ర,మహేష్ కుమార్, శేఖర్ రెడ్డి,కోటేశ్వర్,హసన్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ స్లిప్పుల పంపిణీ

వీపనగండ్ల : మండల కేంద్రంతో పాటు సంగినేనిపల్లి, తూముకుంట, బొల్లారం, గోపాల్ దిన్నె, రంగవరం, పుల్గర్ చర్ల పలు గ్రామాలో లో కొల్లాపూర్ శాసనసభ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ స్లిప్పులను బి ఎల్ ఓ లు కమల, ఎల్లమ్మ, నాగేశ్వరి, సుగుణ బాయ్, రాధా ఇంటింటికి తిరిగి ఓటర్ స్లిప్పులను పంపిణీ చేశారు.



సీపీఐ(ఎం) అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం

• బ్రహ్మరథం పడతారని వెంకట్రాములు వెల్లడి

- మదనాపురం



సీపీఐ(ఎం) పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగన్న గెలుపు కోసం మద నాపురం మండల సీపీఐ(ఎం) పార్టీ నాయకులు మిర్యాలగూడ నియో జకవర్గంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. వన పర్తి జిల్లా కమిటీ సూచన మేరకు.. మదనాపురం మండల సీపీఐ(ఎం) కార్యదర్శి వెంకట్ రాములు శనివారం పార్టీ నాయకులతో కలిసి ప్రజలను పలుకరిస్తూ కేంద్ర, రాష్ట్ర వైఫల్యాలపై వివరించి అభ్యర్థి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్య క్షులు మొగిలి, నియోజకవర్గ ప్రజలు పాల్గొన్న ట్లు వెల్లడించారు.

కాంగ్రెస్ ప్రచారం



ఆత్మకూరు;పట్టణంలో మరియు గుంటి పల్లి గ్రామంలో సింగిల్ విండో డైరెక్టర్ రాములు ఆధ్వర్యంలో వివిధ వార్డులను శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలను తెలియపరుస్తూ చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. పట్టణంలో నాయకులు పట్టణ అధ్యక్షుడు నల్గొండ శ్రీనివాసులు,గాండ్ల రఘు, మాజీ అధ్యక్షులు రహమతుల్లా హజ్మత్,మాజీ ఎంపీటీసీ శారదమ్మ మంజుల, గణేష్, శ్రీనివాసులు, గుంటిపల్లి గ్రామంలో పెద్ద హనుమంతు, చిన్న హను మంతు, వెంకటన్న,గణేష్,మాసన్న,ఆంజ నేయులు, శివ, కురుమూర్తి ,ఎస్ వెంకటన్న, పెద్ద సాయన్న, టాంకి ఆంజనేయులు, శివలు పాల్గొన్నారు.



కసిరెడ్డికి మద్దతుగా .. ఇంటింటి ప్రచారం

కల్వకుర్తి : కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి కి మద్దతుగా స్థానిక నాయకులు శనివారం పట్టణంలోని విద్యానగర్ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, రాహుల్, గోపాల్, ఖదీర్ తదితరులు విద్యానగర్ కాలనీలో ఇంటింటికీ వెళ్లి రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కసిరెడ్డి నారాయణరెడ్డి కి ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ధికార పార్టీ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. మరోసారి అధికార పార్టీకి అవకాశం ఇస్తే ఈ ప్రాంతం అభివృద్ధి విషయంలో వెనుకబడి పోతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని చెప్పారు. ఇంటింటికీ వెళ్లి ఆరు గ్యారెంటీ పథకాలకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటికీ ఉద్యోగం అంటూ మోసం

- నిరుద్యోగ చైతన్య యాత్ర బృందం



అలంపూర్ : ఇంటింటికీ ఉద్యోగం అంటూ కేసీఆర్ ప్రజలను మోసం చేశారని నిరుద్యోగ చైతన్య యాత్ర టూర్ ఇన్చార్జ్ ఇంద్రనాయక్ విమర్శించారు. శనివారం నిరుద్యోగ చైతన్య యాత్ర బృందం అలంపూర్ పట్టణానికి చేరుకుంది. వీరికి ఏఐసీసీ కార్యదర్శి, కాంగ్రెస్ అభ్యర్థి సంపత్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాశ్ రెడ్డి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇంద్ర నాయక్ మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో కేజీ టు పీజీ ఉచిత విద్య అమలు చేస్తామని మేనిఫెస్టోలో పేర్కొని అమలు చేయడంలో విఫలమయ్యాడని, బీఆర్ఎస్ ప్రభుత్వం దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే విద్యా రంగానికి తక్కువ నిధులను ఖర్చు చేసిందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదో తరగతి పరీక్షలతో పాటు టీఎస్పీఎస్సీ పరీక్ష నిర్వహించడంలో విఫలం కావడం వల్ల విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని, జాబ్ క్యాలెండర్ లేకపోవడంతో గ్రూప్2 పరీక్షలు వాయిదా వేయాలని యువకులు నిరసన తెలిపితే కేసీఆర్ చేయించారని అన్నారు. 2018 ఎన్నికల మేనిఫెస్టోలో నిరుద్యోగ యువతకు 3016 నిరుద్యోగ భృతి ప్రకటించి అమలు చేయలేదని, 2023 ఎన్నికల మేనిఫెస్టోలో నిరుద్యోగులకు సంబంధించిన ప్రస్తావన చేయలేదని విమర్శించారు. ప్రజలకు కావలసింది పింఛన్లు కాదని, ఇంట్లో ఉన్న యువకులకు ఉద్యోగం ఇవ్వాలని అప్పుడే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని అన్నారు.బీఆర్ఎస్‌ను ఓడించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని, అలంపూర్ నియోజకవర్గం నుంచి సంపత్ కుమార్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ఇన్‌చార్జ్ మహేష్, వలికొండ నరసింహ, ప్రతినిధులు గిరి, జనా ర్దన్, యోగి, సలీం, వేణు, కిట్టు, వెంకట్, భాను, వినయ్, మధు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

ఊట్కూర్ : మండలంలోని నిడుగుర్తి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఆర్‌బీ ఎస్ కే ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు విద్యార్థులకు ఆరోగ్య సంబంధ విషయంలో తగు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి ఉపాధ్యాయులతో పాటు వైద్యులు రామకృష్ణ రెడ్డి, సంతోషినీ, ఏఎన్ఎం వెంకటలక్ష్మి ఉపాధ్యాయ బృందం వెంకటప్ప సలాం సునీత సుజాత లియాకత్ అలీ ఆంజనేయులు శ్రీనివాసులు పాల్గొన్నారు.



పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని..

సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్



వనపర్తి : ఎన్నికల్లో పనిచేసే ప్రతి ఒక్క అధికారి ఫామ్ -12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి తేజస్నందలాల్ పవార్ ఆదేశించారు. శనివారం వనపర్తి ఐ డీఓ సీ కార్యాలయంలోని ప్రజావాణి హాల్లో ఎన్నికలలో పనిచేసే వివిధ శాఖల అధికారులతో వనపర్తి రిటర్నింగ్ అధికారి ఎస్.తిరుపతి రావుతో కలిసి వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ సమావేశమయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్విని యోగం చేసుకోవాలని అన్నారు. జిల్లాలో ఎన్నికలలో పని చేస్తున్న అధికారులు, సిబ్బంది అందరూ పోస్టల్ బ్యాలెట్ కోసం ఫామ్ -12 దరఖాస్తులను పూర్తి చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వనపర్తిలోని ఐడీఓసీ అధికారులు, సిబ్బంది, తహసీల్దార్‌లు, ఎంపీడీ వోలు, అబ్జర్వర్లకు ఉన్న అధికారులు, సిబ్బంది, గ్రామ పంచాయతీ సెక్రటరీలు, ఎన్నికలలో విధులు నిర్వహించే ప్రతి అధికారి ఫామ్ -12ను దరఖాస్తు చేసుకోవడంతో తమఓటును సులువుగా సజావుగా వేయవచ్చని సూచించారు. ఎన్నికల రోజున ప్రతి పోలింగ్ స్టేషన్లో మౌలిక సదుపాయాలైన నీరు, విద్యుత్ సరఫరా, రాంపులు, ఫర్నిచర్ ఉండేలా చూసుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు పోల్ డే రోజున ఎన్నికల అధికారులకు సిబ్బందికి మౌలిక సదుపాయాలు,భోజన ఏర్పాట్లు చూడాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా గ్రామాలలో సర్పంచులు, వార్డు సభ్యులు, ఎంపీటీసీ రాజకీయ నాయకుల ప్రమేయానికి తావులేకుండా జాగ్రత్తలు వహించాలని ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద సీసీ కెమెరాలతో నిఘా ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడైనా ఎంసీసీ నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వనపర్తిలో హోమ్ ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్న 80సంవత్సరాలు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు ఈ నెల 21, 22 తేదీలలో వారికి ఇంటి వద్దనే ఓటు వేసేలా ఏర్పాట్లు చేశామన్నారు. ఎన్నికల సంఘం తీసుకువచ్చిన సి-విజిల్ యాప్ ను విస్తృతంగా ప్రచారం కల్పించాలన్నారు. ఎక్కడైనా ఎన్నికల నియమావళికి విరుద్ధంగా సంఘటనలు జరిగితే సి-విజిల్ ఆప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, 100 నిమిషాల లోపు ఆ ఫిర్యాదును సంబంధిత సిబ్బంది చేదిస్తారని అన్నారు. గ్రామాలలో సి- విజిల్ యాప్ పోస్టర్లను విస్తృతంగా ప్రసారం కల్పించేలా అతికించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్నికలు నిజాయితీగా.. నిష్పక్షపాతంగా.. పారదర్శకంగా జరిగేందుకు ప్రతీ అధికారి, సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో వనపర్తి రిటర్నింగ్ అధికారి ఎస్.తిరుపతి రావు, ఆర్డీవో పద్మావతి, జిల్లా నోడల్ అధికారులు, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు

నిస్వార్థపరుడు వనగంటి ఈశ్వర్

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్



వనపర్తి : ప్రజా సమస్యలపై నిరంతరం గలమెత్తి ఉద్యమాలతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎర్రజెండాను నిలబెట్టిన నిస్వార్థపరుడు వనగంటి ఈశ్వర్ అని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం డీ జబ్బార్ అన్నారు. సీపీఐ(ఎం) పార్టీ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా మాజీ కార్యదర్శి ఈశ్వర్ మూడవ వర్ధంతిని, వనపర్తి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలోని ఆయన స్తూపం దగ్గర ఫోటోకు, స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సీపీఐ(ఎం) వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ మూడవ వర్ధంతి కార్యక్రమానికి సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి డీ కుర్మయ్య అధ్యక్షత వహించి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం. డీ. జబ్బార్ , జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వనగంటి నాగేశ్వర్ ప్రసంగించారు. కార్మిక వర్గానికి , రైతు , కూలీలకు, పేద ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారన్నారు. ఆయన డిగ్రీ చదువుకొని సీపీఐ(ఎం) పార్టీలో 25 సంవత్సరాలు జిల్లా కార్యదర్శిగా పనిచేశారన్నారు. ప్రజా ఉద్యమాలను నడపడంలో, ప్రజల సమస్యలపై పరిష్కారం చూపడంలో ఆయన అమరజీవి అని, నిస్వార్థ జీవి అని కొనియాడారు. సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నాయకుడని, కార్యకర్తలను తయారు చేయడంలో దిట్ట అన్నారు. 1995లో శాసన ఉల్లంఘన ఉద్యమంలో సరళీకరణ ప్రపంచీకరణ విధానాలకు వ్యతిరేకంగా వనపర్తి ఆర్.డీ.ఓ కార్యాలయం ముందు ర్యాలీ , ధర్నా నిర్వహించారన్నారు. ఈ ధర్నాకు నాయకత్వం వహించిన వనగంటి ఈశ్వర్ పై ఇతర కార్యకర్తలపై పోలీసు అధికారులు తీవ్రంగా లాఠీఛార్జి చేసి గాయపరచారని పేర్కొన్నారు. విద్యుత్ చార్జీలు తగ్గించాలని పోరాడినందుకు మంత్రిని గెరావ్ చేస్తే తీవ్రంగా పోలీసులు గాయపరిచారని తెలిపారు. వనపర్తి పట్టణంలో 1972లో పార్టీ పునర్నిర్మాణం చేశారని తెలిపారు. నాటి నుంచి ఆయన మరణించే వరకు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు పార్టీని విస్తరించేందుకు తీవ్ర ప్రయత్నం చేశారని కొనయాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం. రాజు, జి.దేవేందర్, పట్టణ నాయకులు జి మదన్, ఎ.రమేష్, సీనియర్ అడ్వకేట్ ఎన్. పురుషోత్తం, జి బాలరాజు, జి బాలస్వామి, ఎస్. బుచ్చన్న, నాయకులు గోపాలకృష్ణ, శ్రీనివాసులు, శేషన్న, డీ ఆంజనేయులు, బి కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

చివరి ఆయకట్టుకు నీరందివ్వడమే లక్ష్యం

- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్ఏ సంపత్ కుమార్



అలంపూర్ : ఆర్‌టీ ఎస్ శివ రాయగడకు సాగునీరందించడమే లక్ష్యమని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంపత్ కుమార్ అన్నారు. శనివారం అలంపూర్ పట్టణంలోని జెడ్పీటీసీ శంషాద్‌ఇస్మాయిల్ నివాసంలో పలువురు నాయకులతో కలిసి సంపత్ కుమార్ మాట్లాడుతూ ఆర్డీఎస్ నీరందించేందుకు తను పోరాటం చేసి తుమ్మిళ్లను సాధించానని, తను సాధించిన తుమ్మిళ్లను పూర్తి చేసి రిజర్వాయర్లు నిర్మించడంలో బీఆర్ఎస్ విఫలమైందని, కాంగ్రెస్ అభ్యర్థిగా తనను గెలిపిస్తే మూడు రిజర్వాయర్లను పూర్తి చేసి చివరి ఆయకట్టు రైతులకు సాగు నీరందిస్తానని, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ అలంపూర్ నియోజకవర్గంలో ఆధిపత్యం చెలాయించడం కోసం బీఆర్ఎస్ అభ్యర్థిగా అర్హత లేని వ్యక్తిని ఎమ్మెల్యేగా పోటీ చేయించారని, బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిపించడంతో నియోజకవర్గానికి,ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదని, కాంగ్రెస్ అభ్యర్థి సంపత్ కుమార్ గెలిపించడం వల్ల నియోజకవర్గ అభివృద్ధి చెందుతుందని మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాష్ రెడ్డి అన్నారు. అనంతరం జెడ్పీటీసీ శంషాద్ ఇస్మాయిల్ ఇంటి నుండి గాంధీ చౌక్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మహేష్ గౌడ్, నర్సన్‌గౌడ్, సుల్తానాపురం సర్పంచు రమ ణమ్మ, శ్రీనివాసులు, బుక్కాపురం భాస్కర్, లింగనవాయి దూద్ భాషా, చెంచన్న, రాధాకృష్ణ, మండలంలోని ఆయా గ్రామాల్లోని యువకులు కాంగ్రెస్‌లో చేరారు. వివేకానంద యూత్ నాయకులు సంజీవ నాయుడు ఆధ్వర్యంలో అలంపూర్‌లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, ప్రభుత్వాసుపత్రిని అభివృద్ధి పరచాలని, చివరి ఆయకట్టుకు సాగు నీరివ్వాలని, అలంపూర్‌లో బస్సు డిపో ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రంను సంపత్ కుమార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇస్మాయిల్, ఎంపీపీ బేగంగోకారి, మాజీ జెడ్పీటీసీ మద్దిలేటి, అడ్డాకుల రాము, రామకృష్ణ, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ మద్దతు..

కాంగ్రెస్ అభ్యర్థి సంపత్‌కుమార్‌ను ఎమ్మెల్యేగా గెలిపించేందుకుగాను సీపీఐ తరఫున మద్దతు ఇస్తున్నట్లు సీపీఐ తాలూకా కార్యదర్శి పెద్దబాబు తెలిపారు. శనివారం పెద్దబాబు సంపత్ కుమార్‌ను కలిశారు.

ఓటర్ స్లిప్‌ల పంపిణీ పరిశీలన

ధన్వాడ : పోలింగ్ కేంద్రం, బూత్‌ల వివరాలతో కూడిన ఓటర్ స్లిప్‌ల పంపిణీనీ ఆత్మకూర్ మున్సిపాలిటీలోని సోం సాగర్ లోని 213, 214 అమర్ చింత 231, 233 బీసీ కాలని, పాత ఎస్సీ కాలనీలలో రిటర్నింగ్ అధికారి మయంక్ మిత్తల్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. ఓటర్లకు స్లీప్ లతో పాటు వారికి ఇంక ఎలాంటి కరపాత్ర లను అందజేస్తునరన్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఓటర్ స్లిప్‌లతో పాటు ఓటరు గైడ్ బుక్‌లెట్ ఓటింగ్ ప్రక్రియ, వినియోగంలో అర్హత గల పత్రాలు, అభ్యర్థుల వివరాల సమాచారాన్ని అందిస్తున్నామన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి బూత్ లెవల్ అధికారులు స్లీప్‌లను అందజే యాలని, అనంతరం వారి ద్వారా సంతకాన్ని తీసుకోవాలన్నారు. బల్క్‌లో స్లీప్‌లను అందించి నట్టైతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ నెల 22వ తేదీ వరకు పంపిణీ పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపీడీఓ, సెక్ట్రోరియల్ అధికారి, సూపర్ వైజర్, బూత్ లెవల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

